ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



బాపట్ల జిల్లా వార్తలు

5

శనివారం 5 జూలై 2025

3 జిల్లాలు.. లక్ష్యం

రూ. 550 కోట్లు

గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలకు సంబంధించి ఈ ఏడాది కౌలు రైతులకు ఇవ్వాల్సిన వార్షిక రుణ పద్దును లీడ్‌బ్యాంక్ విడుదల చేసింది. ఈ ప్రకారం బాపట్ల జిల్లాలో రూ.200 కోట్లు, గుం టూరు జిల్లాలో రూ.170, పల్నాడు జిల్లాలో రూ.180 కోట్లను రుణాల రూపంలో అందించాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. కౌలు రైతులకు రుణాలు అందించే విషయంలో కొర్రీలు వేయడం తగదని, ఉదారంగా వ్యవహరించాలని వార్షిక రుణ పద్దు ప్రకటించే సమయంలోనే బ్యాంకర్లకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలిచ్చింది. వార్షిక పద్దు తెరపైకి రావడంతో బ్యాంకులు అందించే రుణాలపై ఆశలు పెట్టుకుని కౌలు రైతులు సేద్యానికి సన్నద్ధమవుతున్నారు. అయితే గతంలోలా బ్యాంకులు మాయ చేస్తాయా కనికరిస్తాయా చూడాలి.

కౌలు కనికరిస్తారా?

సీసీఆర్‌సీ జారీలో జాప్యం

కౌలు రైతుల గుర్తింపు కోసం ప్రభుత్వం జారీ చేసే సీసీఆర్‌సీ కార్డులకు సంబంధించి అధికారులు లక్ష్యాలు ఘనంగా ప్రకటిస్తున్నారు. తీరా మంజూరు దగ్గరకు వచ్చేసరికి చతికిలపడుతున్నారు. ఈ ఏడాది బాపట్ల జిల్లాలో లక్ష సీసీఆర్‌సీ కార్డులను కౌలు రైతులకు అందించాలని వ్యవ సాయ శాఖకు ప్రభుత్వం లక్ష్యం విధించింది. ఇప్పటికి 18,000 కార్డులను మాత్రమే పంపిణీ చేశారు. గుం టూరు జిల్లాలో 55 వేలు, పల్నాడు జిల్లాలో 68 వేల కార్డులు అందించాల్సి ఉండగా అంతులేని జాప్యం జరుగుతుంది.

- ఖరీఫ్ రుణ లక్ష్యాలు అధిగమిస్తారా
- బ్యాంకర్లపై ఆశతో సాగుకు కౌలు రైతులు
- నిర్దేశించిన గత రుణ లక్ష్యాలు చేరుకోని బ్యాంకులు
- వేలల్లో సీసీఆర్‌సీ కార్డులు.. రుణాలు అంతంతే
- బ్యాంకర్ల వార్షిక పద్దులో గత గణాంకాలన్నీ తీసికట్టు
- ఈ ఏడాదైనా కౌలు రైతులకు న్యాయం జరిగేనా

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

వ్యవసాయ భూమి ఒకరిదైతే సాగు చేసేది కౌలురైతు. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి సాగు చేసే కౌలు రైతుకు సహకారం ప్రకటనలకే పరిమితమవుతోంది. ప్రధానంగా రుణాల విషయంలో బ్యాంకుల నుంచి కౌలురైతులకు సహకారం అందడంలేదన్న విమర్శలున్నాయి. ఏటా ప్రభుత్వం ఘనంగా వార్షిక పద్దు ప్రకటిస్తున్నా.. క్షేత్ర స్థాయిలో అది అమలు కావడం లేదు. ప్రభుత్వ ప్రకటన చూసి ఆశగా బ్యాంకులకు వెళ్లే కౌలు రైతులకు నిరాశే ఎదురవుతోంది. ఈ క్రమంలో ఈ ఏడాది బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాలకు సంబంధించి వార్షికపద్దును ఇప్పటికే లీడ్ బ్యాంకు వర్గాలు విడుదల చేశాయి. రుణ లక్ష్యాల్లో 7 నుంచి పది శాతం వరకు కౌలు రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం చెప్పింది. ఈ పరిస్థితుల్లో ఖరీఫ్‌లో అయినా న్యాయం జరుగుతుందని ఆశలు (మిగతా 8వ పేజీలో)





● సాగుకు సిద్ధం చేసిన పొలం



బాపట్ల రూరల్ పరిధిలోని అసైన్డ్ భూముల్లో ఆక్వా సాగు

అక్రమ సాగుకు అంతేదీ

- హడావిడి తప్ప చర్యలు శూన్యం
- వేల ఎకరాల అసైన్డ్ భూముల్లో రొయ్యల సాగు
- ఎన్‌జీటీ ఆదేశాల మొదలు.. నిబంధనలన్నీ బేఖాతర్

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

అసైన్డ్ భూముల్లో తొలుత ఇసుక తవ్వకాలు జరపడం.. తర్వాత వాటిని రొయ్యల చెరువులుగా మార్చడం ఇదీ తీర ప్రాంతంలో జరుగుతున్న తంతు. సీఏఏ (కోస్తా ఆక్వా కల్చరల్ అథారిటీ) రిజిస్ట్రేషన్ ఎవరికీ పట్టదు. ఎన్‌జీటీ మార్గదర్శకాల పట్టింపు ఊసే ఉండదు. అనధికార రొయ్యల చెరువులను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేదా రూ.లక్షల్లో జరిమానా విధించాలని.. అప్పటికీ వినకుంటే.. ధ్వంసం చేయాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యూన్(ఎన్జీటీ) ఉత్తర్వులు జారీ చేసి మూడేళ్లయ్యింది. కానీ, ఇప్పటి వరకు మత్స్యశాఖ తీసుకున్న చర్యలు ఏంటని పరిశీలిస్తే.. సమాధానమే లేదు. అనుమతి లేకుండా సాగు చేస్తున్న రొయ్యల చెరువులను నిబంధనల ప్రకారం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. లేదంటే రూ.లక్షల్లో జరిమానా విధించడమో లేక వాటిని ధ్వంసం చేయడమో చేయాలని ఎన్‌జీటీ గతంలోనే విస్పష్టమైన ఆదేశాలిచ్చింది. ఈ ఉత్తర్వులు వచ్చినప్పుడు నోటీసులు జారీ పేరిట మత్స్యశాఖ హడావిడి చేసింది. కానీ, చర్యలు తీసుకున్న దాఖలాలు ఎక్కడా లేవు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న రొయ్యల సాగుపై నివేదిక ఇవ్వాలని గతేడాది యంత్రాంగంతో జరిగిన తొలి పరిచయ సమావేశంలోనే రెవెన్యూ మంత్రి అనగాని మత్స్యశాఖను ఆదేశించారు. అవి ఉత్త మాటలుగానే మిగిలిపోయాయి తప్పితే కనీసం నివేదిక కూడా అమాత్య చెంతకు చేరలేదని సమాచారం. మొత్తం అనధికారిక రొయ్యల సాగుపై ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలనే డిమాండ్లు జిల్లా వాసుల నుంచి పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి. అసైన్డ్ భూముల్లో జీవనోపాధి కోసం ఎకరం, రెండెకరాలు సాగు చేసుకుంటున్న బక్క రైతాంగమే ఈ నోటీసులకు స్పందిస్తోంది తప్పితే వందల ఎకరాల్లో అనధికారికంగా సాగు చేసుకుంటున్న బడాబాబులెవరూ ప్రభుత్వ నిబంధనలను ఖాతరు చేయక పోవడం వారి లెక్కలేని తనానికి అద్దం పడుతోంది.

జిల్లాలో దాదాపు 11 వేల ఎకరాలు అనధికారం

జిల్లా వ్యాప్తంగా దాదాపు 23 వేల ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతుండగా ఇందులో 11 వేల ఎకరాలు అనధికారికమేనని క్షేత్ర స్థాయి గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో అసైన్డ్‌తో పాటు ప్రభుత్వ భూముల వాటా 75 శాతంగా ఉండడం గమనార్హం. ఈ సాగు అంతా కూడా అన్ రిజిస్టర్‌గానే సాగుతోంది. పైగా సంబంధిత పత్రాలు లేకున్నా.. విద్యుత్‌శాఖ అడిగిందే తడవుగా కరెంట్ కనెక్షన్ ఇచ్చారు. వ్యవస్థలన్నీ ఏళ్ల తరబడి నిద్రావస్థలోనే ఉండడంతో ఈ సాగు ఏటికేడు పెరుగుతూ వస్తోంది. .అసైన్డ్, ప్రభుత్వ భూములను చెరబట్టి రొయ్యల సాగు చేస్తున్న బడాబాబులు కాసులు దండుకుంటున్నారు. ఈ భూములను చెరబట్టిన వారిలో ఒక్కొక్కరు 30 ఎకరాల నుంచి 100 ఎకరాల వరకు రొయ్యల సాగు చేస్తున్న వారే ఉన్నారు. అనధికారిక రొయ్యల సాగుకు. వైసీపీ హయాంలో పూర్తిగా గేట్లు ఎత్తేశారు. దీంతో అక్రమ సాగు రెట్టింపయ్యింది. 2019-2024 మధ్య కాలంలోనే దాదాపు 3 వేల ఎకరాల అసైన్డ్ భూమిని చెరబట్టి రొయ్యల చెరువులుగా మార్చినట్లు అధికారులే నిగ్గుతేల్చారు. బాపట్ల రూరల్ పరిధిలో దాదాపు 20 అడుగుల మేర ఇసుక తవ్వకాలు జరిపి తిరిగి ఆ భూములను రొయ్యల చెరువులుగా మార్చిన వైనం అక్రమార్కుల బరితెగింపునకు నిదర్శనం. తమ భూముల్లో సారం దెబ్బతిని పంట దిగుబడులు అమాంతం పడిపోతున్నాయని అప్పట్లో రైతులు వేడుకున్నా ఎవరూ స్పందించలేదు.

పేదలను సంపన్నులుగా మార్చడమే లక్ష్యం

● బంగారు కుటుంబాలకు చెక్కుల పంపిణీలో మంత్రి అనగాని

నగరం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పేద కుటుంబాలను సంపన్న కుటుంబాలుగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా రేపల్లెలో మంత్రి బంగారు కుటుంబానికి నగదు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం, స్వర్ణాంధ్రవిజన్ 2047 కార్యక్రమాలతో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్నామన్నారు. సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు పాలన సాగుతుందన్నారు. నగరం మండలం చిన్నమట్లపూడి గ్రామానికి చెందిన షేక్ కరిముల్లా, ఖాదర్ మొహీద్దీన్ లకు రూ.లక్ష చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నగరం ఎంపీడీవో బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



నగదు చెక్కును పంపిణీ చేస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

రైతుల్లేని బజార్లు

దళారుల రంగ ప్రవేశం

- ఖాళీగా దుకాణాల దర్శనం
- ఆదరణ కోల్పోతున్న రైతుబజార్లు
- కానరాని సంచార వాహన రైతు బజార్లు

పొన్నూరుటౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పొలం నుంచి వినియోగదారులకు కూరగాయలు అందిస్తున్న.. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా వినియోగదారులకు తక్కువ ధరకు రైతులే విక్రయించే ఉద్దేశంతో నెలకొల్పిన రైతుబజార్లు నానాటికీ ప్రాభవం కోల్పోతున్నాయి. ప్రస్తుతం పేరుకు రైతుబజార్లు ఉన్నా అక్కడ రైతులు కానరావడంలేదు. ఇక బహిరంగ (మిగతా 8వ పేజీలో)



● పొన్నూరు రైతు బజారులో ఖాళీగా ఉన్న షాపులు

పంచాయతీల్లో.. చర్యలకు శ్రీకారం

నిధుల దుర్వినియోగంపై విచారణలు కొలిక్కి

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

వైసీపీ హయాంలో అక్రమాలకు నెలవుగా పంచాయతీలను మార్చే శారు. అందినకాడికి నిధులను దోచేశారు. వైసీపీ నేతలకు కొంతమంది పంచాయతీ సిబ్బంది కూడా తోడవడంతో ఇష్టారీతిన అక్రమాలకు తెగ బడ్డారు. దాదాపు 300 వరకు వచ్చిన ఫిర్యాదులపై గత పాలకులు తొక్కిపెట్టారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఆయా అక్రమాలపై దృష్టిపెట్టి విచారణ చేపట్టింది. జిల్లాలోని దాదాపు 33 పంచాయతీల్లో జరిగిన నిధుల అవకతవకలపై 500 ఫిర్యాదులపై చేపట్టిన విచారణల న్నీ కొలిక్కివచ్చాయి. దీంతో సంబంధిత అక్రమార్కులపై చర్యలు చేప ట్టారు. ఇప్పటికే ఆరుగురు పంచాయతీ సిబ్బందిపై వేటు వేసిన ప్రభు త్వం సంతమాగులూరు మండల పరిధిలో ఇద్దరు, అద్దంకి మండల పరిధిలోని ఓ సర్పంచ్ చెక్‌పవర్‌ను కూడా రద్దు చేసింది. గత ప్రభుత్వంలో అడ్డగోలుగా వ్యవహరించిన మరి కొంతమంది ఉద్యోగులపై చర్యలకు సిఫారసు చేస్తూ ప్రతిపాదనలు కలెక్టర్ వెంకటమురళి వద్దకు చేరాయి. రేపోమాపో వారిపై కూడా సస్పెన్షన్ కొరడా ఝుళిపిం చనున్నట్లు తెలు స్తోంది. భట్టిప్రోలు పంచాయతీలో రూ.1.82 కోట్ల అక్రమాలు జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. గత ప్రభుత్వంలో పని చేసిన ఓ డీపీవో వైసీపీ నేతల సేవలో తరించగా ఆయన వివరణతో పాటు జరిగిన అవక తవకల గుట్టు కూడా ప్రభుత్వం వద్దకు చేరినట్లు సమాచారం చర్యలతో సరిపెట్టకుండా నిధుల రికవరీపై కూడా ప్రభుత్వం దృష్టిపెట్టినట్లు తెలు స్తోంది. కారంచేడు మండలం కుంకల మర్రు పంచాయతీపై చేపట్టిన విచారణ నివేదిక ప్రభుత్వం వద్దకు చేరినట్లు సమాచారం. నిబంధనల ప్రకారం చిక్కుముళ్లు ఎదురవుతుండడంతో సాధ్యాసాధ్యాలపై అధికా రులు మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం.





సీఎం వీక్షణ సమావేశానికి అధికారులతో కలిసి పాల్గొన్న కలెక్టర్ జె.వెంకటమురళి

పీ-4లో రాష్ట్రంలో బాపట్ల ప్రథమం

కలెక్టర్ వెంకటమురళిని అభినందించిన సీఎం చంద్రబాబు

బాపట్ల, జూలై 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 62,388 బంగారు కుటుంబాలు ఉంటే 44,920 కుటుంబాలను 3,528 మార్గదర్శకులకు దత్తత ఇవ్వడంతో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా పీ-4 అమల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. ఇప్పటికే 13 కుటుంబాలకు జిల్లా అధికారులు జీవనోపాధి కూడా కల్పించారు. ఈ మేరకు శుక్రవా రం కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు వీక్షణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ వెంకటమురళిని ముఖ్యమంత్రి ప్రత్యే కంగా అభినందించారు. పీ 4 అమలులో ప్రణాళిక, సమష్టిగా అధికారుల పనితీరు బాగుందని ప్రశంసించారు. బంగారు కుటుంబాలను 72 శాతం అనుసంధానించడం అభినందనీయమన్నారు. మిగిలిన 17వేల కుటుంబాలను మార్గదర్శులకు దత్తత ఇవ్వాలని సూచిం చారు. రాష్ట్రంలోని అన్నిజిల్లాలు బాపట్ల జిల్లాను స్ఫూర్తిగా తీసుకోవాలని సీఎం సూచించారు. జిల్లాలో 44,920 కుటుంబాలను దత్తతు తీసుకోగా వారికి ఎన్జీవోలను అనుసంధానం చేసినట్లు కలెక్టర్ సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీలు నియమించి పీ-4 కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. తద్వారా ఆయా కుటుంబాల్లోని వారికి నైపుణ్యాలు, కెరియర్ గైడెన్స్ వంటి సేవలు అందిస్తున్నామన్నారు. సమావేశంలో సీపీవో షాలెంరాజు, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, ఆర్డీవో పి.గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

ఒకే ఆధార్‌పై 150 విద్యుత్ మీటర్లు
నాలుగేళ్లుగా పథకాలకు కుటుంబం దూరం.. 8

రైల్వేస్టేషన్లలో డిస్‌ప్లే బోర్డులకు రూ. 5.04 కోట్లు
● టెండర్ల ప్రక్రియ ప్రారంభించిన రైల్వే శాఖ 6

కార్యాలయాలకు దారేదీ?



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ లావు, వేదికపై చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, జడ్పీ చైర్‌పర్సన్ క్రిస్టినా, కలెక్టర్లు నాగలక్ష్మి, అరుణ్‌బాబు, జడ్పీ సీఈవో తదితరులు

ఎత్తిపోతలను పట్టించుకోరా?

నిర్వహణపై ధ్వజమెత్తిన ఎమ్మెల్యేలు

- 201 పథకాలకు ఏపీఎస్ఐడీసీలో ఒక్క అధికారి
- కల్తీ విత్తనాలు, పురుగు మందులపై ప్రశ్నల వర్షం
- వాడివేడిగా సాగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

గుంటూరు సిటీ, జూలై 4 (ఆంధ్రజ్యోతి): వందల కోట్లతో నిర్మించిన ఎత్తిపోతల పథకాలు మూలనపడేశారు. గత ఐదేళ్లలో కనీస మరమ్మతులకు నోచుకోలేదు. పాలకుల నిర్లక్ష్యం వ్యవసాయ రంగానికి పెనుశాపంగా మారింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 201 ఎత్తిపోతల పథకాలు ఉంటే ఏపీఎస్ఐడీసీలో పర్యవేక్షణ అధికారి ఒక్కరేనా.. అంటూ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు ధ్వజ మెత్తారు. శుక్రవారం ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వాడివేడిగా జరిగింది. ఎమ్మెల్యేలు ఎత్తిపోతల పథకాల నిర్వహణపై ధ్వజమెత్తారు. ఎత్తిపోతల పథకాలకు సంబంధించి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ అడిగిన ప్రశ్నకు మూడు జిల్లాల వ్యవసాయ అధికారులు సమాధానం చెప్పలేక నీళ్లనమిలారు. నీటి సంఘాలు రాజకీయ నేతలకు ఆదాయ వనరులుగా మారాయని ఆరోపించారు. ఏపీఎస్ ఐడీసీ అధికారులు మాట్లాడుతూ 201 ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు ప్ర ణాళిక సిద్ధం చేశామన్నారు. వేలాది ఎకరాలకు సాగునీరు అందించే జెర్రివాగు, పేటసన్నె గండ్ల, అనుపు (మిగతా 8వ పేజీలో)

50 ఏళ్ల కల.. వరికెపూడిసెల : శ్రీకృష్ణ దేవ రాయలు

పల్నాడును సస్యశ్యామలం చేసే 50 ఏళ్ల కల వరికెపూడిసెల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు. అటవీశాఖకు రూ.14.8 కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కేంద్రం నుంచి రూ.1800 కోట్లు విడుదల చేయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా, శాసనసభ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, గుంటూరు, పల్నాడు జిల్లా కలెక్టర్లు నాగలక్ష్మి, అరుణ్‌బాబు, ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, ధూళిపాళ్ల నరేంద్ర, నక్కా ఆనందబాబు, భాష్యం ప్రవీణ్, డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్లు మక్కెన మల్లికార్జునరావు, వడ్రాణం హరిబాబు పాల్గొన్నారు.

జీడీసీసీబీ మాజీ చైర్మన్ నల్లపాటి మృతి



నల్లపాటి శివరామ చంద్రశేఖరరావు(ఫైల్)

నరసరావుపేట టౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): జీడీసీసీబీ మాజీ చైర్మన్ నల్లపాటి శివరామ చంద్రశేఖరరావు(84) శుక్రవారం మృతి చెందారు. నరసరావుపేట మండలం జొన్నగడ్డకు చెందిన ఆయన కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ హైదరాబాదులో తుదిశ్వాస విడిశారు. భార్య ప్రమీల రెండున్నర సంవత్సరాల క్రితం గతించారు. నల్లపాటి శివరామ చంద్రశేఖరరావుకు రామచంద్రప్రసాదు, వంశీ మోహన్ ఇద్దరు కుమారులు. రామచంద్ర ప్రసాదు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ఉన్నారు. వంశీ మోహన్ అమెరికాలో ఉంటున్నారు. నల్లపాటి శివరామచంద్రశేఖరరావు తండ్రి నల్లపాటి వెంకటేశ్వర్లు చౌదరి శాసనమండలి సభ్యులుగా వ్యవహరించారు. ఆంధ్ర తొలి స్పీకర్ నల్లపాటి వెంకట్రామయ్య చౌదరి ఆయన పెదనాన్న. టీడీపీ నుంచి రాజకీయాల్లోకి ప్రవేశించిన నల్లపాటి నరసరావుపేట జెడ్‌పీటీసీ సభ్యులుగా అత్యధిక మెజారిటీతో గెలుపొంది, రికార్డు సృష్టించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్‌గా 2007లో పనిచేశారు. అత్యక్రియలు శనివారం నరసరావుపేట మండలం జొన్నలగడ్డలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

మద్యం మత్తులో డ్రెయినేజీలో పడి మృతి

బాపట్ల, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని విజయకృష్ణ థియేటర్ సమీపంలోని డ్రెయినేజీలో నాగల కృష్ణ (37) అనే వ్యక్తి పడి చనిపోయినట్లు పట్టణ సీఐ ఆర్.రాంబాబు శుక్రవారం తెలిపారు. మద్యం మత్తులో తూలి డ్రెయిన్‌లో బోర్లగా పడటం వల్ల మృతి చెందాడని, మృతుడు నెల్లూరులోని చౌడుగారి తోట నివాసి అని వెల్లడించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. ఎస్సై చంద్రావతి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

దేవదాయ ఆస్తుల రికార్డులు పక్కాగా ఉండాలి

● రీజినల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్



మాట్లాడుతున్న ఆర్‌జేసీ చంద్రశేఖర్ ఆజాద్

పెదకాకాని, జూలై 4(ఆంధ్రజ్యోతి): దేవదాయశాఖకు సంబంధించిన ఆస్తులకు రికార్డు పక్కాగా ఉండాలని ఆ శాఖ తిరుపతి రీజినల్ జాయింట్ కమిషనర్ (ఆర్‌జేసీ) చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు. శుక్రవారం పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానంలోని కల్యాణ మండపంలో గుంటూరు, పల్నాడు జిల్లాల దేవస్థాన కార్యనిర్వహణాధికారులతో దేవదాయ శాఖ భూములపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. దేవస్థాన భూముల ప్రాపర్టీ రిజిష్టర్లు, రెవెన్యూ రికార్డులు వెబ్ ల్యాండ్ అడంగల్, 1బీలో నమోదు చేయించాలన్నారు. దేవస్థానాల సర్వీస్ ఈనామ్ భూములు ఈనామ్-బీ రిజిస్టర్, ఆర్‌ఎస్‌ఆర్ ప్రకారం ఉండాలన్నారు. భూ ఆక్రమణలపై ఆర్‌ఆర్ చట్టం ప్రకారం ఆర్డీవోలకు అప్పీలు చేయాలని సూచించారు. దేవస్థాన భూముల లీజు/లైసెన్స్ ఆమోదం ఉత్తర్వులు, ఇప్పటి వరకు సెక్షన్ 83కింద జారీ చేసిన తొలగింపు నోటీసులు, సామూహిక ఆక్రమణల స్థితి తదితరాల సమీక్షించారు. దేవస్థానం ఆస్తులు కాపాడాల్సిన బాధ్యత ఈఓలదేనని చంద్రశేఖర్ ఆజాద్ స్పష్టం చేశారు. గుంటూరు జోన్ ఉప కమిషనర్ కామినేని బసవేశ్వర శ్రీనివాసరావు, పెదకాకాని శివాలయం ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్, గుంటూరు జిల్లా ఏసీ మాధవి, పల్నాడు డీఈవో అచ్యుత్, సహాయ కమిషనర్లు సుభద్ర రేఖ, రెండు జిల్లాల ఈఓలు, మేనేజర్లు పాల్గొన్నారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

మాచర్ల రూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం శుక్రవారం నాటికి 521.90 అడుగులు ఉంది. ఇది 152.76 టీఎంసీలకు సమానం. ఎస్‌ఎల్‌బీసీ 900 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 900 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. కాగా శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 52,067 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

ఎన్‌ఎస్‌ఎస్ రాష్ట్ర అధికారిగా డాక్టర్ మద్దినేని

● ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



డాక్టర్ మద్దినేని సుధాకర్

గుంటూరు (విద్య), జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఎన్‌ఎస్‌ఎస్ అధికారిగా డాక్టర్ మద్దినేని సుధాకర్ నియమితులయ్యారు. గుంటూరులోని చౌడవరం ఆర్.వి.ఆర్ అండ్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో 30 ఏళ్లగా మేథమెటిక్స్ విభాగంలో ఆయన అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. 23 సంవత్సరాల నుంచి కళాశాల ఎన్.ఎస్.ఎస్, జిల్లా అధికారిగా సేవలు అందిస్తున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, పురస్కారాలు అందుకున్నారు. యూనివర్సిటీ, రాష్ట్ర స్థాయిల్లో ఉత్తమ ఎన్.ఎస్.ఎస్. అధికారిగా, జాతీయ స్థాయిలో ఇందిరా గాంధి ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్‌గా భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ నుంచి అవార్డు అందుకున్నారు. డాక్టర్ మద్దినేని జె.కె.సి కళాశాల, ఐఐటీ బాంబే, ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో శుక్రవారం 17.27 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. పవర్ జనరేషన్ ద్వారా 3,600 క్యూసెక్కుల నీరు, లీకుల ద్వారా నాలుగు వందల క్యూసెక్కులు, మొత్తం నాలుగు వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.70 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	104, 112, 123
చికెన్ విత్ స్కిన్(కిలో)	200.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	210.00

31,653 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 27,878 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 31,653 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 3,750 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	9700	11200
334	9500	13000	**ఏసీ కామన్ వెరైటీ**		
నెంబరు. 5	10000	13200	334	9500	13000
273	---	----	నెంబరు. 5	10000	13300
341	10000	13500	273	--	---
4884	---	---	341	10000	13400
సూపర్ 10	----	---	4884	10000	12200
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	10000	13800	తేజ	10000	13500
షార్క్-1	--	---	బ్యాడిగి	10000	12600
బ్యాడిగి	10000	12600	దేవనూరు డీలక్స్	-----	--
దేవనూరు డీలక్స్	10000	12400	తాలుకాయలు	4500	7000

కార్యాలయాలకు దారేదీ?





జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయం ప్రాంగణంలో ఆక్రమణలు, దుకాణాల ముందు బైకుల పార్కింగ్..

● ప్రైవేట్ మార్కెట్‌లా జిల్లా అధికారుల కార్యాలయాలు
● కుచించుకుపోతున్న కలెక్టరేట్ ప్రాంగణం
● దుకాణాలు, బడ్డీకొట్లతో తప్పని ఇబ్బందులు

గుంటూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): డాక్యుమెంట్ రైటర్లు, నోటరీలు, ఈ-స్టాంపుల విక్రేతలు, జిరాక్స్ సెంటర్ల ఆక్రమణలతో డీఈవో, జిల్లా రిజిస్ట్రార్, సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ కార్యాలయాలున్న ప్రాంగణం కుంచించుకుపోయింది. వీళ్ల వద్దకు వచ్చే టూవీలర్లు, కార్లతో అధికారులు, ఉద్యోగులు తమ వాహనాలు ఎక్కడ పార్కింగ్ చేసుకోవాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఎవరికి వారు ఇష్టారాజ్యంగా బడ్డీ బంకులు, సంచార వాహనాలు ఏర్పాటు చేసుకున్నారు. రెవెన్యూ భవన్‌లో ఒక చిన్న షాపు అద్దెకు తీసుకుని, దానికి అనుబంధంగా ఎంతకావాలంటే అంత స్థలంలో షెడ్లు వేసి ఆక్రమించుకొంటున్నారు. జిల్లా ఉన్నతాధికారుల కళ్లెదుటే ఈ ఆక్రమణలు ఉన్నా ఎవరూ వాటిని పట్టించుకోవడం లేదు.

ఒక ప్రహరీతో విభజన..

ఒకప్పుడు కలెక్టరేట్ ప్రాంగణం సువిశాలంగా ఉండేది. వాహనాల పార్కింగ్‌కు ఎలాంటి కొదవ ఉండేది కాదు. అలాంటిది గతంలో ఇక్కడ పని చేసిన ఒక డీఆర్‌వో తన నివాసానికి అడ్డంగా వాహనాలు పార్కింగ్ చేస్తున్నారని కలెక్టరేట్ ప్రాంగణాన్ని విభజించారు. దాంతో డీఈవో, రిజిస్ట్రార్, సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ కార్యాలయాలు కలెక్టరేట్ ప్రాంగణం నుంచి ఒక ప్రహరీతో వేరు అయ్యాయి. ఆ తర్వాత రెవెన్యూ భవన్‌ని నిర్మించారు. ఇలా విభజన చేయడం వల్ల కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్‌వో, ఏవో ఇటువైపు చూసే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో స్థలం కనిపిస్తే చాలు రాత్రికి రాత్రి ఏదో ఒక బడ్డీ దుకాణాన్ని అక్కడ ఏర్పాటు చేసేస్తున్నారు. ప్రవేశ ద్వారం మొదలుకొని అనేక ఆక్రమణలు ఇక్కడ వెలిశాయి. కొందరైతే అదేదో వారి సొంత స్థలం అన్నట్లుగా శాశ్వత కట్టడాలు కూడా నిర్మించేసుకొన్నారు. ఎవరూ అభ్యంతరం పెట్టకపోవడం అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది.

హడావుడి చర్యలే..

ఏదైనా పని మీద, ఇన్‌స్పెక్షన్ కోసం ఈ మూడు కార్యాలయాలు ఉన్న ప్రాంగణానికి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వాహనాలు రావాలన్నా ఇబ్బందికరమే. ఏ ఒక్కరి అజమాయిషి లేకపోవడం వల్లే ఇలా ఆక్రమణలు వెలిశాయన్నది బహిరంగ రహస్యం. గతంలో ఒకటి, రెండు సార్లు ఆక్రమణలను జిల్లా యంత్రాంగం తొలగించినా, ఆ తర్వాత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టకపోవడంతో మరిన్ని ఆక్రమణలు పుట్టుకొచ్చాయి. ఈ ప్రాంగణం చూస్తే ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నట్లుగా కనిపించదు. అదేదో మార్కెట్ ఉందన్న భావన కలుగుతుంది. ఈ నేపథ్యంలో కలెక్టర్ తగిన చర్యలు చేపట్టాలని వివిధ వర్గాలు కోరుతున్నాయి.

రైల్వేస్టేషన్లలో డిస్‌ప్లే బోర్డులకు రూ. 5.04 కోట్లు

● టెండర్ల ప్రక్రియ ప్రారంభించిన రైల్వే శాఖ

గుంటూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని పలు రైల్వేస్టేషన్‌లలో వివిధ రకాల డిస్‌ప్లే బోర్డుల ఏర్పాటుకు రైల్వే శాఖ రూ.5.04 కోట్ల నిధులు మంజూరు చేసింది. డివిజన్ పరిధిలోని ఎనిమిది ప్రధాన రైల్వే స్టేషన్లలో కోచ్ ఇండికేటర్ బోర్డులు, ట్రైన్స్ ఎట్ ఏ గ్లాన్స్ తదితర బోర్డులను ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం టెండర్ల ప్రక్రియని ప్రారంభించింది. ఈ నెల 22వ తేదీ లోపు టెండర్లు ఖరారు చేసి, ఏడాది వ్యవధిలోనే వీటిని ఏర్పాటు చేస్తుంది. రేపల్లె, మాచర్ల, మిర్యాలగూడ, నంద్యాల, గిద్దలూరు, కంభం, కురిచేడు రైల్వేస్టేషన్లలో ఈ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు అవుతాయని రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. దీని వల్ల ఏ బోగి ఎక్కడికి వచ్చి ఆగుతుందనేది ప్లాట్‌ఫాం ఉన్న ఇండికేషన్ బోర్డులలో తెలిసిపోతుంది. అలానే రైలు రాకపోకల సమయం తెలిపే.. ఎల్‌ఈడీ బోర్డులను కూడా ఏర్పాటు చేస్తారు.

నడికుడి - శ్రీకాళహస్తి.. ఎఫ్‌ఎల్‌ఎస్ రీవ్యాలిడేషన్

నడికుడి - శ్రీకాళహస్తి నూతన రైలు మార్గంలో ఫైనల్ లొకేషన్ సర్వేని రీవాలిడేషన్ చేయాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఈ నూతన రైలు మార్గంలో పామూరు - అట్లూరుపాడు సెక్షన్ మధ్యన 132 కిలోమీటర్ల దూరం ఉంది. కొన్ని కోర్టు కేసుల కారణంగా పనులు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో దశాబ్దం క్రితమే జరిగిన ఎఫ్‌ఎల్‌ఎస్‌కు సంబంధించిన డేటాని తీసుకుని ఇప్పుడు యూఏవీ డ్రోన్ వీడియోగ్రఫీతో వాలిడేషన్ చేస్తారు. దీని వల్ల అప్పటికి, ఇప్పటికి గ్రౌండ్ లెవల్‌లో ఏమైనా మార్పులు జరిగాయా అన్నది, అప్పట్లో లేని నిర్మాణా లు ఈ పదేళ్లలో ఏమైనా జరిగి ఉంటే ఇట్టే తెలిసిపోతుంది. అలానే భూమి ఆక్రమణలు జరిగితే.. వెలుగులోకి వస్తాయి. ఇందుకోసం రూ.1.85 కోట్లను రైల్వే శాఖ వెచ్చించబోతోంది. ఈ ఎఫ్‌ఎల్‌ఎస్ రీవాలిడేషన్‌ని ఆరు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకొంది. ఈ రీవాలిడేషన్ పూర్తి అయితే రైల్వేకు నడికుడి - శ్రీకాళహస్తి నూతన రైలు మార్గం పూర్తి చేసేందుకు ఏ విధంగా ముందుకెళ్లాలనే దానిపై ఒక స్పష్టత వస్తుంది.

మంతెన ఆశ్రమంలో యువకుడి ఆత్మహత్య



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ, భూపతి మృతదేహం

తుళ్లూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : అమరావతి రాజధాని ప్రాంతంలోని వెంకటపాలెం గ్రామ పరిధిలో గల మంతెన సత్యానారాయణరాజు ఆశ్రమంలో గురువారం రాత్రి యువకుడు ఉరేసుకొని అత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడులోని కోయంబత్తూరుకు చెందిన భూపతి (23) ఆరు నెలల క్రితం ఇంటర్న్‌షిప్ కోసం ఆశ్రమానికి వచ్చాడు. ఇతనితోపాటు మరో 40 మంది కూడా వచ్చారు. ఆశ్రమంలోని రెండవ ఫ్లోర్‌లో ఉంటున్న భూపతి ఫ్యాన్‌కి టవల్‌తో ఉరేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ప్రేమించిన యువతికి తాను ఉరేసుకుంటున్నట్టు ఫోన్ చేసి భూపతి చెప్పాడు. మృతునితో పాటు వచ్చిన వారికి ఈ విషయాన్ని ఆ యువతి చెప్పింది. దీంతో వారు గదికి వెళ్లి చూడగా అప్పటికే ఉరేసుకొని మృతి చెందినట్టు తుళ్లూరు ఎస్‌ఐ కలగయ్య తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని మంగళగిరి ఎయిమ్స్ హాస్పటల్‌కు తరలించారు. పోస్టుమార్టం అనంతరం బంధువులకు భూపతి మృతదేహాన్ని శుక్రవారం అప్పగించినట్టు ఎస్‌ఐ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో.. లైన్‌మెన్ గాయాలు



క్షతగాత్రుడు గోపీ

వేమూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బలిజేపల్లి గ్రామంలో లైన్‌మెన్ రాజోలు గోపి విద్యుదాఘాతానికి గురయ్యాడు. గ్రామంలో విద్యుత్ అంతరాయం ఏర్పడంతో పోల్ ఎక్కి మరమ్మతులు చేస్తున్నాడు. అయితే విద్యుత్ సరఫరా ఉండటం వల్ల షాక్‌కు గురైన గోపి తీగలపైనే పడిపోయాడు వేలాడుతున్న లైన్‌మెన్‌ను చూసిన గ్రామస్థులు చూసి కర్రల సాయంతో అతనిని కొట్టి కిందకి పడవేశారు. ఈ సందర్భంలో అతని రెండు చేతులకు తీవ్రంగా గాయాలయ్యాయి. స్పృహ తప్పి పడిపోయిన లైన్‌మెన్‌కు ప్రథమ చికిత్స అందించారు. ఎడమ చేతకి తీవ్రంగా గాయాలు కావడంతో ట్రాన్స్ కో అధికారులు మెరుగైన వైద్యం కోసం గుంటూరు ఆసుపత్రికి తరలించారు. ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. దీనిపై ఏఈ గోపిని వివరణ కోరగా మరమ్మతుల కోసం పోల్ ఎక్కే సమయంలో సప్లై.. ఆపి ఎక్కడం జరిగిందన్నారు. అయితే పైకి ఎక్కి మరమ్మతులు చేస్తున్న సందర్భంలో విద్యుత్ సరఫరా అయ్యిందని చెప్పారు. దీనిపై డీఈ ప్రత్యేక విచారణ నిర్వహిస్తున్నట్లు వివరించారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

గుంటూరు(లీగల్), జూలై 4(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ చక్రవర్తి తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కక్షిదారులు తమ వివాదాలను రాజీ మార్గంలో పరిష్కరించుకొని లబ్ధి పొందాలని పేర్కొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు, పార్టీషన్, ప్రో నోటు దావాలతో పాటు.. రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం కొన్ని ఎక్సైజ్ కేసులు, మోటార్ వాహన ప్రమాద బీమా, చెక్ బౌన్స్, భూ సేకరణకు సంబంధించి నష్టపరిహారం, ప్రీ-లిటిగేషన్ కేసులు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కక్షిదారులు, పోలీస్, బ్యాంక్, ఇన్సూరెన్స్ కంపెనీల అధికారులు, న్యాయవాదులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు జాతీయ లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ మార్గంలో పరిష్కారానికి సహకరించాలని కోరారు. ముఖ్యంగా సివిల్ కేసులలో అప్పీల్, చెక్కు బౌన్స్ కేసులు ఎక్కువగా రాజీ చేసే దిశగా కక్షిదారులకు ఆయన పిలుపునిచ్చారు.

దేశంలోనే తల్లికి వందనం అద్భుతమైన పథకం

● పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి



మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి, పక్కన ఎమ్మెల్యే యరపతినేని, జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి, జంగా కృష్ణమూర్తి

పిడుగురాళ్ల, జూలై 4 (ఆంధ్రజ్యోతి): దేశ చరిత్రలో తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో ఒకే రోజు రూ.10 వేల కోట్లు జమచేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని రాష్ట్ర విద్యుత్ శాఖ, పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పిడుగురాళ్ల ఆర్‌అండ్‌బీ బంగ్లాలో శుక్రవారం విలేకర్ల సమావేశంలో మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ ఏడాది పాలనలో చంద్రబాబునాయుడు నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో ఇంటింటికి వెళ్తున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా పింఛన్ల పెంపు, తల్లికి వందనం పథకాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. జగన్ ఇద్దరికి అనిచెప్పి ఒక్కొక్కరికే తల్లికి వందనం నిధులు జమచేయడం జరిగిందన్నారు. అలాంటి జగన్‌ను రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో మంత్రి పేర్కొన్నారు. జగన్ పాలనలో చేసిన అప్పులు తీర్చేందుకు, సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వానికి కొంత ఇబ్బంది ఉన్నప్పటికీ.. ఏ పథకాన్ని నిలుపుచేయడం లేదని స్పష్టం చేశారు. అన్ని పథకాలతో పాటు మరికొన్ని పథకాలను కూడా అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంతో ఒక్కో నియోజకవర్గానికి 10 వేల కనెక్షన్లు ఇస్తున్నామని, ఈ పథకం ద్వారా విద్యుత్ ఆదా చేయడంతో పాటు మిగులు విద్యుత్‌ను విద్యుత్ శాఖ కొనుగోలు చేస్తుందన్నారు. దీపం పథకం నగదు ఖాతాలలో జమకావడం కొన్నిచోట్ల ఆలస్యమైనా త్వరలో అవి కూడా జమ అవుతాయని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. వ్యవసాయానికి 7 గంటలు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నామని, ప్రతి ఏడాది 6 శాతం విద్యుత్ వినియోగం పెరుగుతుందన్నారు. ఈ ఏడాది 70 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నామని, నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు అవసరమైన ప్రతిచోట విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని సన్నగిల్లబోనివ్వమని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని, పింఛన్ పెంపు చేయడంతో పాటు 1వ తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందజేస్తున్నామన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అవినీతి కొండంత పేరుకుపోయిందని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ గురజాల నియోజకవర్గంలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంతో పాటు మరికొన్ని కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన వారందరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. టీటీడీ సభ్యులు జంగా కృష్ణమూర్తి, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు, డాక్టర్ వున్నం నాగమల్లికార్జునరావు, మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వడ్డవల్లి సర్వేశ్వరరావు, తురకా వీరస్వామి పాల్గొన్నారు.

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె



ఎమ్మెల్యే నరేంద్రవర్మను సన్మానించి మెమెంటో అందజేస్తున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్

ఎమ్మెల్యే వేగేశనను సత్కరించిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి

బాపట్ల,జూలై 4 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్ హైటెక్ సిటీ శిల్పకళావేదికలో తెలంగాణ అండ్ ఆంధ్రప్రదేశ్ క్షత్రీయ సేవాసమితి ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మను కేంద్ర రక్షణశాఖా మంత్రి రాజ్‌నాథ్ సన్మానించి మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, క్షత్రీయ సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలోనే ప్రజా సంక్షేమం : ముక్కామల

బాపట్ల, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వంలోనే ప్రజా సంక్షేమం సాధ్యమైందని టీడీపీ మండల అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు అన్నారు. మండలంలోని నరసాయపాలెం గ్రామంలో శుక్రవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని పార్టీశ్రేణులతో కలిసి ఆయన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు జెట్టి దినేష్, యూనిట్ ఇన్‌చార్జి శ్రీనివాసరావు, బూత్ ఇన్‌చార్జిలు కారుమంచి ప్రేమచంద్, రామనాథం గంటికోట, సురేష్, చెల్లి పేతురు, నవీన్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కొండుభొట్లపాలెంలో...

మండలంలోని కొండుభొట్లపాలెం గ్రామంలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ మహిళలతో కలిసి ఇంటింటికెళ్ళి కరపత్రాలు పంచుతూ ప్రభుత్వం సూపర్‌సిక్స్ హామీలను అమలు చేస్తుందని ఇప్పటికే అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లూదియా, ప్రతాప్, వెంకటేష్, కొండలు, జయ పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వంగవీటి రంగా



కేక్‌కట్ చేస్తున్న గుడపాటి శ్రీనివాసరావు, అనగాని శివప్రసాద్ తదితరులు

రేపల్లె, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడి వారికి అండగా నిలిచిన వ్యక్తి వంగవీటి మోహన్‌రంగా అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గుడపాటి శ్రీనివాసరావు అన్నారు. నిజాంపట్నం మండలం కోనఫలం గ్రామంలో వంగవీటి రంగా జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ సేవాభావంతో ప్రజలకు అండగా నిలిచి వారి మనస్సుల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము, దండుప్రోలు వెంకటేశ్వరరావు, రంగా అభిమానులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

యాజలిలో...

కర్లపాలెం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పేద, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి దివంగత వంగవీటి మోహనరంగా అని బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ అన్నారు. వంగవీటి మోహనరంగా 78వ జయంతి సందర్భంగా శుక్రవారం యాజలిలో ఆయన విగ్రహానికి కాపు సంఘ నాయకులు, పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిట్టలవానిపాలెం మండల మాజీ అధ్యక్షుడు హుస్సేన్‌బేగ్, జనసేనపార్టీ గ్రామ అధ్యక్షుడు తోట శ్రీనివాసరావు, బాపట్ల కాపు సేవా సంఘం అధ్యక్షుడు ఇక్కుర్తి శ్రీనివాసరావు, దమ్మన్నవారిపాలెం సర్పంచ్ జగ్గయ్య, యాజలి జనసేన నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

భీమావారిపాలెంలో...

బాపట్ల, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన వంగవీటి మోహన రంగా సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ మాజీ ఛైర్మన్ నరాలశెట్టి ప్రకాశరావు అన్నారు. వంగవీటి జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం భీమావారిపాలెంలోని ఆయన విగ్రహం వద్ద నిర్వహించారు. కాపు సంఘం నాయకులతో కలిసి వంగవీటి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం అధ్యక్షుడు ఇక్కుర్తి శ్రీనివాసరావు, పాలెం సుబ్బారావు, కొటికలపూడి సురేష్, జి.గిరిజారాణి తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ జిట్టా ప్రమీలారాణి టీడీపీ నాయకులతో కలిసి భీమావారిపాలెంలోని ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను కొనియాడారు. ఆమె మాట్లాడుతూ వంగవీటి సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు జిట్టా శ్రీనివాసరావు, శీలం శ్రీనివాసరావు, అందేల మల్లేశ్వరరావు, డేగల ప్రసాద్, కోళ్ళపూడి శివరామకృష్ణ, కోళ్ళపూడి సీతారామాంజనేయ ప్రసాద్, గుగ్గిలం లక్ష్మీనారాయణ, గెల్లి దిలీప్‌కుమార్, కావటి బాజి, సత్యేంద్ర పాల్గొన్నారు.

వ్యాధులపై ప్రజలలో అవగాహన పెంపొందించాలి

● జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ విజయమ్మ

బాపట్ల, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : హెచ్ఐవీ, టీబీ, హెపటైటీస్ బీసీ వంటి వ్యాధులపై ప్రజలలో అవగాహన పెంపొందించటం, ఉచిత పరీక్షలు, కౌన్సెలింగ్, అవసరమైన చికిత్సకు మార్గనిర్దేశం చేయటం ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపెయిన్ ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఎస్.విజయమ్మ తెలిపారు. డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ అవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా లెప్రసి, ఎయిడ్స్, టీబీ ఆఫీసర్ డాక్టర్ ఎస్‌కేఎండీ సాధిక్, ప్రోగ్రామ్ మేనేజర్ సయ్యద్ జానీబాషా, డీపీవో ప్రేమ్‌పావని, ఐసీటీసీ, పీపీటీసీటీ కౌన్సిలర్‌లు, ల్యాబ్ టెక్నిషియన్లు పాల్గొన్నారు.

చిరస్మరణీయులు పింగళి వెంకయ్య

బాపట్ల, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : పింగళి వెంకయ్య వర్ధంతిని శుక్రవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ వద్ద గల ఆయన వద్ద నిర్వహించారు. ఏవీవీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

గొర్రెలకు నట్టల నివారణ మందు పంపిణీ

కర్లపాలెం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : యాజలి గ్రామంలోని మేకలు, గొర్రెలకు వైద్యులు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాజలి టీడీపీ అధ్యక్షుడు దామర్ల సూర్యనారాయణ పాల్గొని మేకలకు, గొర్రెలకు నట్టల నివారణ మందు వేశారు. పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుమార్తెకు ఉద్యోగం రావటం వల్లే పెన్షన్ తొలిగించారు : కోన

బాపట్ల, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 9వ వార్డు చిల్లరగొల్లపాలెంలో బోయిన శివమ్మ కుమార్తెకు టీచర్ ఉద్యోగం రావటం వల్ల పెన్షన్ తొలిగించారని, దీనిని వైసీపీకి అంటగట్టటం సరికాదని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటిలో ఒకరికి ఉద్యోగం వస్తే పెన్షన్ ఆగిపోతుందనే విషయాన్ని పాలకులు తెలుసుకోవాలన్నారు. దీనిపై ఆసత్య ఆరోపణలు చేయటం సరికాదన్నారు.

కాంపౌండర్ టు కార్డియాలజిస్ట్!

● చిత్తూరులో ఐదేళ్లుగా రెండు, మూడు ఆస్పత్రుల్లో నకిలీ డాక్టర్ విధులు

చిత్తూరు రూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : చిత్తూరులో ఐదేళ్లుగా కార్డియాలజిస్ట్‌గా పని చేస్తున్న ఓ నకిలీ డాక్టర్ బాగోతం బయటపడింది. బాపట్ల జిల్లా చెరుకుపల్లికి చెందిన వీరాంజనేయులు పదేళ్ల క్రితం ఆర్ఎంపీగా ప్రాక్టీస్ చేశాడు. కొంతకాలమయ్యాక గుంటూరులోని కొన్ని ఆస్పత్రుల్లో కాంపౌండర్‌గా పని చేశాడు. ఆ తర్వాత డాక్టర్‌గా అవతారం ఎత్తి పలు పెళ్లిళ్లు చేసుకున్నాడు. ఆ విషయం బయటకు పొక్కి కేసులు నమోదు కావడంతో చిత్తూరుకు మకాం మార్చాడు. డాక్టర్ రమేష్‌బాబుగా పేరు మార్చుకుని నగరంలోని ఏకే అమ్మా ఆస్పత్రిలో కార్డియాలజిస్ట్‌గా చేరిపోయాడు. ఏడేళ్ల క్రితం పెళ్లాడిన మహిళ అదనపు కట్నం కోసం వేధించడంతో పుట్టింటికి వెళ్లిపోయింది. ఇతడిపై అనుమానం వచ్చి విచారించగా అసలు డాక్టరే కాదని, ఎంతోమంది మహిళలను పెళ్లిపేరుతో మోసం చేశాడని తెలిసి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

అర్హులు ప్రభుత్వ పథకాలు అందుకోవాలి

● సమస్యలు నా దృష్టికి తీసుకు రండి
● చుండూరు ప్రజలతో ఎమ్మెల్యే ఆనందబాబు



చుండూరులో వృద్ధ దంపతులకు కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

చుండూరు (వేమూరు), జూలై 4 (ఆంధ్రజ్యోతి) : అర్హులైన వారంతా ప్రభుత్వ పథకాలను అందుకోవాలని, స్థానికంగా ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే సహకరిస్తానని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. మండల కేంద్రం చుండూరు దళితవాడలో శుక్రవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయా కుటుంబాలలో సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. కౌలు రైతులంతా గుర్తింపు కార్డులు పొందాలని తద్వారా ప్రభుత్వ సాయం అందుకునే అవకాశం ఉన్నదని తెలిపారు. ఈ సందర్భంగా అనేకమంది మహిళలు కూటమి ప్రభుత్వ పాలనపై సంతృప్తిని వ్యక్తపరిచారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎలాంటి నిబంధనలు లేకుండా తల్లికి వందనం పథకం ద్వారా ఆర్థిక సాయం అందించడం సంతోషం కలిగించిందన్నారు. దళితవాడలో కొన్నిచోట్ల మురుగునీటి కాల్వల నిర్మాణంతో పాటు అంతర్గత రోడ్లు కూడా నిర్మించాల్సిన అవసరం ఉందని ఆనందబాబుని కోరారు. అందుకు సంబంధించిన చర్యలకు అధికారులను ఆదేశించి సహకరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు వంగా సాంబిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ గొట్టిపాటి జయపూర్ణకుమారి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు శివారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు యల్లారెడ్డి, పార్టీ నాయకులు బాలకోటిరెడ్డి, కుర్రి వెంకటరెడ్డి, మొవ్వా శరత్‌చంద్ర, షేక్ జానీ, వీఎస్‌కె ప్రసాద్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెండు మండలాల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు'

కొల్లూరు, భట్టిప్రోలు, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆధ్వర్యంలో శనివారం రెండు మండలాల్లో నిర్వహిస్తున్నారు. భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరులో, కొల్లూరు మండలం దోనేపూడి గ్రామాల్లో జరిగే ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయా మండలాల టీడీపీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.

అల్లూరి సీతారామరాజు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

● ఎస్పీ తుషార్ డూడి



అల్లూరి సీతారామరాజు పటానికి సెల్యూట్ చేస్తున్న ఎస్పీ తుషార్ డూడి

బాపట్ల, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో అల్లూరి జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అల్లూరి పటానికి సిబ్బందితో కలిసి పుష్పాంజలి ఘటించి అక్కడ జరిగిన సభలో ఎస్పీ మాట్లాడుతూ భారతస్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వాలశక్తిగా, సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి దాని కొరకే తనప్రాణాలను అర్పించిన యోధులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి.విజయసారధి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ. మౌలుద్దీన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అల్లూరి చిరస్మరణీయులు : ఆర్డీవో



అల్లూరి చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న ఆర్డీవో గ్లోరియా తదితరులు

మన్యం ప్రజల హక్కుల కోసం సాయుధ పోరాటాన్ని సాగించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయులని ఆర్డీవో పి.గ్లోరియా అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం అల్లూరి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులతో కలిసి ఆయన పటానికి పుష్పాంజలి ఘటించి అక్కడ జరిగిన సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ అల్లూరి పోరాటపటిమ విప్లవ కార్యాచరణ అనితర సాధ్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో జి.గంగాధర్‌గౌడ్, ఐఅండ్ పిఆర్ ఏడి టి.మోహనరాజు, కలెక్టరేట్ ఏవో మల్లిఖార్జునరావు, డిటి డబ్ల్యువో ప్రకాశరావు పాల్గొన్నారు.

పోరాట యోధుడు అల్లూరి : కమిషనర్



సిబ్బందితో కలిసి అల్లూరి పటానికి పుష్పాంజలి ఘటిస్తున్న కమిషనర్ రఘునాథరెడ్డి తదితరులు

బాపట్ల, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : భారతస్వాతంత్రోద్యమ చరిత్రలో బ్రిటీష్ వారికి సింహస్వప్నంగా నిలిచిన గొప్ప పోరాటయోధుడు అల్లూరి సీతారామరాజు అని కమిషనర్ జి.రఘునాథరెడ్డి అన్నారు. అల్లూరి జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆయన పటానికి పుష్పాంజలి ఘటించి అక్కడ జరిగిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ అల్లూరి ఆశయ సాధనకు ప్రతిఒక్కరు పునరంకితం కావాలన్నారు. కార్యక్రమంలో చీరాల మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, అద్దంకి మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర, మున్సిపల్ మేనేజర్ పి.లక్ష్మయ్య, డీఈ ఎస్ఎస్ కృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ వసతి గృహంలో...

పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి టి.కృష్ణమోహన్, జిల్లానాయకులు భానుతేజలు విద్యార్థులతో కలిసి అల్లూరి పటానికి పుష్పాంజలి ఘటించి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అలుపెరగని ఉద్యమం నిర్వహించిన పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చందు, జీవన్, విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజనులకు అండగా నిలిచిన అల్లూరి : ఎంపీడీవో

కర్లపాలెం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : మన్యం వాసుల కష్టాలను తీర్చటానికి, తెల్లదొరలు దోపిడిని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాడిన యోధుడు అల్లూరి సీతారామరాజు అని ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి మండలస్థాయి అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఐనంపూడి శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ రజిని, శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి సుమంత కుమార్, ఏపీ శ్యామ్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

● సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మితన ప్రాణాలు అర్పించిన మహాయోధుడు అల్లూరి సీతారామరాజు అని క్షత్రియ యూత్ నాయకుడు పెనుమెత్స వేణుగోపాల్‌రాజు అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా క్షత్రియనాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత, నక్కా సంతోష్, పెనుమెత్స వెంకటరామరాజు, హరిబాబు, బాపిరాజు, రామరాజు పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెంలో...

పిట్టలవానిపాలెం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యం విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పిట్టలవానిపాలెం ఐలెండ్ సెంటర్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. అల్లూరి శివరామరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన త్యాగనిరతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బొలగాని అరుణ కుమారి సుబ్బారావు, రుద్రరాజు వర్మరాజు, మాజీ సర్పంచ్ వేగేశన జ్యోతి రామకృష్ణంరాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జుబేర్, బదిరి నారాయణరాజు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఖాజీపాలెంలో జరిగిన కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కె.అనూష ప్రసన్నరాజు, అలకాపురం సర్పంచ్ మంతెన గంగరాజు, ఖాజీపాలెం గ్రామ టీడీపీ అధ్యక్షుడు దండు శ్రీనివాసరాజు, మండల డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.శివరామరాజు, పరిమిరామకృష్ణసాయిబాబు, వి.వెంకటేశ్వరరాజు, గుమ్మడి సీతయ్య తదితరులు నివాళులర్పించారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎ.ఏలీషాబాబు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ డి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది, చందోలు పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ ఎం.వెంకటశివకుమార్, మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు.

కొల్లూరు, భట్టిప్రోలులో...

కొల్లూరు, భట్టిప్రోలు, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : కొల్లూరులోని ఐటీఐ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అల్లూరి 128వ జయంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎస్ఐ అమర్‌వర్ధన్, ప్రిన్సిపల్ గుమ్మడి శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీతారామరాజు దేశభక్తిని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. భట్టిప్రోలులోని వివేకానంద స్ఫూర్తిస్థల్ వద్ద ఉన్న సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివేకానందుడు నిర్యాణం చెందిన రోజు కూడా కావడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మనోజ్‌కుమార్, బొనిగల సుబ్బారావు, రాజేష్, రమేష్, సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు రావూరి సత్యనారాయణ, జె.హేమశంకరరావు, ఉమామహేశ్వరరావు, పి.సత్యనారాయణ, బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించి ఖాళీలను భర్తీ చేయాలి : వలి

బాపట్ల, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు బిటి వలి డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్రకమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఎర్ర బ్యాడ్జిలు ధరించి ఉద్యోగులు విధులకు హాజరయ్యారు. మధ్యాహ్నం డిపో ఎదుట ధర్నా చేశారు. కార్యక్రమానికి డిపో అధ్యక్షుడు టి.చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా వలి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఐఆర్ ప్రకటించి వెంటనే 12వ పీఆర్‌సీ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కార్యదర్శి వైఎస్ రావు మాట్లాడుతూ ఆర్టీసీ పద్ధతిలోనే వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, కండెక్టర్‌లు, గ్యారేజి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● రేపల్లె, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ ఉద్యోగుల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టిసారించి తక్షణమే పరిష్కరించాలని ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు డి.కమాకరరావు అన్నారు. ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు, కండక్టర్లు, మెయింటినెన్స్ సిబ్బంది క్లరికల్ విభాగంలో సుమారు పదివేలమంది నియామకాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆగస్టు 15 నుంచి ప్రవేశపెట్టనున్న మహిళలకు ఉచిత ప్రయాణ స్కీమ్ విజయం సాధించాలంటే వెంటనే ఆర్టీసీకి 2500 బస్సులు కావాలని, పది వేల సిబ్బంది నియామకాలకు అనుమతి ఇవ్వాలన్నారు. డిపో సెక్రటరీ డీఎస్ చిట్టిబాబు, ఉపాధ్యక్షుడు వి.సాంబశివరావు, జాయింట్ సెక్రటరీ మరకా శ్రీనివాసరావు, గ్యారేజ్ సెక్రటరీ మౌలాఖాన్, మల్లికార్జున్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పోస్టుమాన్ శంకరయ్యకు ఘన సన్మానం

కర్లపాలెం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : సమయపాలన వహించి ఉత్తరాలు సకాలంలో ఇవ్వడం ద్వారా ఎందరో యువత ఉద్యోగాలు సాధించారని జీఎల్ఐ పోస్టల్ అధికారి ఉమ్మడివరపు సత్యనారాయణ అన్నారు. కర్లపాలెం పోస్టాఫీస్‌లో పోస్టుమాన్‌గా పని చేసిన శంకరయ్యను శుక్రవారం పోస్టల్ అధికారులు, సిబ్బంది పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

సింహరూఢ వారాహిదేవిగా బగళాముఖి అమ్మవారు



వారాహిదేవిగా శ్రీబగళాముఖి అమ్మవారు

పిట్టలవానిపాలెం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని చందోలు గ్రామంలో ఉన్న శ్రీబగళాముఖి అమ్మవారి దేవస్థానంలో శ్రీవారాహి అమ్మవారి నవరాత్ర మహోత్సవాలలో భాగంగా 9వ రోజు శుక్రవారం శ్రీ బగళాముఖి అమ్మవారిని శ్రీ సింహ రూఢ వారాహి మహా దేవిగా అలంకరణగావించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నరసింహమూర్తి తెలిపారు. మండల, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ సహాయకులు కె.శ్రీనివాసరావు, నాగుల శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను సన్మానించిన దళిత సంఘాల నాయకులు

బాపట్ల, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ఏడాది పాలనలో ఎన్నో అద్భుతాలు సృష్టించిన కలెక్టర్ జె.వెంకటమురళి సేవలు స్ఫూర్తిదాయకమని దళిత సంఘాల జేఏసీ నాయకులు అన్నారు. కలెక్టర్‌ను శుక్రవారం కలిసి ఘనంగా సత్కరించి సన్మానించారు. బడుగు, బలహీనవర్గాల ప్రజలకు అండగా నిలిచి ఎస్సీలకు ఆధార్ కార్డులిచ్చి రేషన్‌కార్డులు వచ్చేవిధంగా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జి.చార్వాక, జేఏసీ నాయకులు శీలం రోజన్‌బాబు, కొచ్చెర వినయ్‌రాజు, మంచాల ఆనంద్, పి.యోహాను, తిరువీధుల శంకరప్రసాద్, మోజెస్ తదితరులు ఉన్నారు.

ఉగ్రవాద చర్యలను అరికట్టాలి

బాపట్ల, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ఉగ్రవాద చర్యలను అరికట్టాలని హిందూ చైతన్య వేదిక జిల్లా సంయోజక్ బండారు జ్వాలా నరసింహం కోరారు. పట్టణంలోని శీలంవారి వీధిలో ఉన్న ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో శుక్రవారం హిందూ చైతన్యవేదిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా సెక్రటరి సీహెచ్‌శివన్నారాయణ, మద్దుల వెంకటరమణ, కోశాధికారి బూర్లె రత్తయ్య, వక్కలగడ్డ ప్రసాద్, శ్రీను, శ్రీనివాసరెడ్డి, నాళం నగేష్ పాల్గొన్నారు.



బాధితులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

రేపల్లె, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : వైద్యం చేయించుకోలేని పేదలకు కూటమి ప్రభుత్వం అండగా ఉండి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికసాయం అందిస్తున్నామని రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. నియోజకవర్గంలోని పలువురికి శుక్రవారం సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం చేయించుకోలేనివారికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండగా నిలుస్తున్నారన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో వందలాది మందికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సుమారు రూ.3 కోట్లుపైనే ఆర్థికసాయం అందించటం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క బాధితుడికి సీఎం సహాయనిధి అందించిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాపశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పంతాని మురళీధరరావు, అనగాని శివప్రసాద్, తాతా ఏడుకొండలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

పార్టీశ్రేణులు చిత్తశుద్ధితో పని చేయాలి

● ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని టీడీపీ శ్రేణులు చిత్తశుద్ధితో పని చేయాలని తద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. మండల కేంద్రం చుండూరు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పార్టీకి సంబంధించిన ప్రతి విభాగంలో బాధ్యతగా వ్యవహరించే వ్యక్తులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలన్నారు. ఆయా గ్రామాల్లో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులను కూడా వివరించి భవిష్యత్ ప్రణాళికలు సంబంధించిన విషయాలను వివరించాలన్నారు. పాల్గొన్నవారు అక్కడికక్కడే టీడీపీ యాప్‌లో ప్రోగ్రామ్‌లో అప్‌డేట్ చేయాలన్నారు. పార్టీ పరిశీలకులు సాంబిరెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమంతో పాటు రాజధాని పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళికబద్ధంగా అడుగులు వేస్తున్నారన్నారు. సమావేశంలో వివిధ స్థాయిలకు చెందిన పార్టీ నాయకులు, మండల పరిధి గ్రామాల్లోని కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలి

● విజన్ 2047 ప్లాన్ సమీక్షలో ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ అభివృద్ధి దృష్ట్యా 15 శాతం వృద్ధి రేటు సాధన లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అధికారులకు సూచించారు. గుంటూరు క్యాంపు కార్యాలయంలో విజన్ ప్లాన్‌పై శుక్రవారం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు విజన్ 2047, బిఫోర్ కార్యక్రమాల అమలుపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా సేవా దృక్పథంతో పథకాలను అమలు చేసే విషయంపై అధికారులు, ఉద్యోగులు ఐకమత్యంగా పని చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక విధానం ద్వారా అందుకున్న సమస్యలు వేగవంతంగా పరిష్కరించే విధానంలో చర్యలు తీసుకోవాలని సూచించారు. డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాన్ని గుర్తించి తగిన రీతిలో నిర్ణయాలు తీసుకోవాలన్నారు. సమావేశానికి ఐదు మండలాల పరిధిలోని వివిధ శాఖల అధికారులు, అతి ముఖ్యమైన శాఖల సిబ్బంది హాజరయ్యారు.

అడవులదీవి ఎస్ఐగా బాబూరావు



బత్తుల బాబూరావు

నిజాంపట్నం(రేపల్లె), జూలై 4 (ఆంధ్రజ్యోతి) : శాంతిభద్రతలను పరిరక్షించేందుకు తనవంతు కృషి చేస్తానని అడవులదీవి ఎస్ఐ బత్తుల బాబూరావు అన్నారు. ఒంగోలు సీసీఎస్ నుంచి సాధారణ బదిలీల్లో భాగంగా శుక్రవారం అడవులదీవి ఎస్ఐగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ స్టేషన్‌పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి

రేపల్లె, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ ఇంజనీరింగ్ ఒప్పంద కార్మికుల వేతనాలను పెంచాలని ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యులు శింగం వాణిశ్రీ అన్నారు. టీడీపీ కార్యాలయంలో శుక్రవారం మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్‌కు మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ వినతిపత్రాన్ని అందించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులకు వర్తింపజేయాలని, పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బాపట్ల జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ పడమటి బిక్షాలు, కార్మికులు బెజ్జం ముఖర్జీ, ముత్యాల దుర్గారావు, ఏసుబాబు, దోవా వీరాస్వామి, శీలం కోటయ్య, మద్దుల రమేష్ పాల్గొన్నారు.

శానిటరీ కిట్లు పంపిణీ

చెరుకుపల్లి, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : చెరుకుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల క్లాప్, షెడ్‌మిత్రలకు ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని శానిటరీ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కేజేఏ శ్రీనివాసన్, స్వచ్ఛభారత్ మండల రీసోర్స్ కో ఆర్డినేటర్, గుళ్ళపల్లి, చెరుకుపల్లి పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

తూటికాడ తొలగింపునకు రసాయనాలు పిచికారి

చెరుకుపల్లి, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : చెరుకుపల్లి మండలం గూడవల్లి వద్ద ఆర్ ఎండ్ డ్రెయిన్‌లో ప్రాజెక్టు కమిటీ అధ్యక్షుడు పంతానిమురళీధరరావు సూచనల మేరకు తూటికాడ, గుర్రపుడెక్క తొలగింపునకు డ్రోన్ సహాయంతో రసాయనాలు పిచికారి చేశారు. ఈ కార్యక్రమాన్ని టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, నీటి సంఘం అధ్యక్షుడు గోగినేని రామాంజనేయులు, రైతు మేకా మహేష్, స్థానికులు పర్యవేక్షించారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

అమృతలూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం అమృతలూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తూ బదిలీ అయిన ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో శాంతి అనూరాధ, విజయలక్ష్మి, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, పోతురాజు, గోపీలను పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. హెచ్ఎం నిరీక్షణరావు, ఎం.వెంకటేశ్వరరావు, ఆదినారాయణ, రవి పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు ఘన నివాళి

అమృతలూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గోవాడ శ్రీ ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శిఖాకొల్లి తాండవకృష్ణ, కె.మురళీకృష్ణ, కొత్తమాసు వెంకటరమణకుమార్, కపలవాయి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కౌలు.. కనికరిస్తారా?

(5వ పేజీ తరువాయి)

పెట్టుకున్న కౌలు రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు. గతేడాది కూడా రుణాల విషయంలో తీవ్ర అన్యాయమే జరిగింది. గతేడాది బ్యాంకులకు నిర్దేశించిన రుణ లక్ష్యాలు ఆచరణలోకి వచ్చేసరికి తీసికట్టుగా ఉన్నాయి. బాపట్ల జిల్లాలో కేవలం రూ.48 కోట్లకు పరిమితమైతే, గుంటూరు జిల్లాలో రూ.32 కోట్లు, పల్నాడు జిల్లాలో రూ.40 కోట్ల వద్దే కౌలు రుణాలు ఆగిపోయాయి. పద్దు ప్రకటించే సమయంలో ప్రకటించిన రుణ గణాంకాల్లో 25 శాతం చేరుకోవడంలో కూడా బ్యాంకులు సఫలం కాకపోవడం కౌలు రైతులపై వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. బ్యాంకులు రుణాలు అందించడానికి సీసీఆర్‌సీ కార్డే ప్రామాణికమని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఆ కార్డుల జారీలో క్షేత్రస్థాయిలో ఎక్కడికక్కడ తీవ్ర జాప్యం జరుగుతోంది. ఒకవేళ కార్డు ఉన్నప్పటికీ బ్యాంకులు పట్టించుకోవడం లేదని కౌలురైతులు ఆరోపిస్తున్నారు. రేపోమాపో ప్రభుత్వం విడుదల చేసే అన్నదాత సుఖీభవ నిధుల విషయంలో కూడా కౌలు రైతుల ఊసే లేకపోవడం వారిని మరింత ఆందోళనకు గురి చేస్తోంది.

నెలవారీ సమీక్షలు చేస్తేనే..

రుణాల విషయంలో బ్యాంకర్లకు ఆదేశాలకే ప్రభుత్వం పరిమితమవుతుంది. వాటి పురోగతిని పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. రుణాల విషయంలో కౌలు రైతుల గంపెడాశలు పెట్టుకుని ఉన్నారు. గతేడాది సీసీఆర్‌సీ కార్డులను రికార్డు స్థాయిలో ప్రభుత్వం అందించింది. కానీ రుణాల విషయంలో మాత్రం వెనకడుగుగానే ఉంది. రకరకాల కొర్రీలతో రుణాల విషయంలో బ్యాంకులు కౌలు రైతులను కనికరించడంలేదు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఆదేశాలతో సరిపెట్టకుండా కౌలు రైతులకు అందించే రుణాల విషయంలో నెలవారీ సమీక్షలు జరిపి బ్యాంకులను జవాబుదారీ చేస్తే తప్ప న్యాయం జరగదు.

సమన్వయం లేక ఇక్కట్లు...

సీసీఆర్‌సీ కార్డులు మొదలుకుని బ్యాంకులు అందించే రుణాల వరకు భూ యజమానులకు అవగాహన కల్పించి కౌలు రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వం పదేపదే వ్యవసాయశాఖకు సూచిస్తోంది. కానీ ఆచరణలో ఈ దిశగా ప్రయత్నాలు జరిగిన దాఖలాలు కనబడడం లేదు. సీసీఆర్‌సీ కార్డుల జారీలో రెవెన్యూ, వ్యవసాయశాఖ పరస్పరం నిందించుకుంటుంటే, రుణాల విషయంలో తమతో వ్యవసాయశాఖ సమన్వయం చేసుకోవడం లేదని బ్యాంకర్లు చెబుతున్నారు. ఇలా ఒకరిమీద ఒకరు కుంటిసాకులు చెప్పుకుంటూ కౌలు రైతులకు మేలు చేయాలనే ప్రభుత్వ ఉద్దేశాలకు తూట్లు పొడుస్తున్నారు.

రైతుల్లేని బజార్లు

(5వ పేజీ తరువాయి)

మార్కెట్‌లో చోటుచేసుకునే పరిణామాలతో రైతుబజార్లకు రోజురోజుకు వినియోగదారుల నుంచి ఆదరణ తగ్గిపోతోంది. చిన్న రైతులకు అధిక ఆదాయం లభించేలా వినియోగదారులకు తక్కువ ధరకు నాణ్యమైన కూరగాయలు అందేలా 1999లో రైతు బజార్లను అప్పటి టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే గత ప్రభుత్వాలు రైతుబజార్లను ప్రత్యేకంగా అభివృద్ధి చేశాయి. గత వైసీపీ పాలకులు రైతుబజార్లపై శీతకన్నేశారు. దీంతో ప్రస్తుతం రైతులు తగ్గి దళారులు, ప్రైవేటు వ్యాపారులు రంగ ప్రవేశంతో క్రమేణా రైతు బజార్ల ప్రాభవం తగ్గిపోయాయి. సిఫార్సులతో స్టాల్స్ దక్కించుకున్న ప్రైవేటు వ్యాపారులు ధరలు ఇష్టారాజ్యంగా పెంచి విక్రయిస్తున్నారు. మార్కెట్లలో జరిగే తూకాల్లో మోసాలు ఇక్కడ కూడా ఉంటున్నాయి. కూరగాయల నాణ్యత అంతంతే. దీంతో వినియోగదారులు రైతు బజార్ల వైపు చూడడం లేదు. వినియోగదారుల వద్దకే కూరగాయలు సరఫరా చేయాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన సంచారవాహనాలు గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఎక్కడా కానరావడం లేదు. ఈ రైతు బజార్ల వాహనాలు మరమ్మతులు, నిర్వాహణ లోపంతో నిలిచిపోయినట్లు సమాచారం. తెనాలిలో 3, మరో మూడు మినీ రైతు బజార్లు, పొన్నూరులో ఒకటి, మంగళగిరి, చిలకలూరిపేట, సత్తెనపల్లిలో రైతు బజార్లు ఉండగా ఒక్కో రైతు బజార్లో రోజుకు 30 నుంచి 100 క్వింటాళ్ల వరకు విక్రయాలు జరుగుతున్నాయి. రైతు బజార్లలో సౌకర్యాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి.

అద్దెల భారంతో వెనుకంజ

గతంలో రైతుబజార్లలో నామమాత్రపు ధరలకు స్టాల్స్ కేటాయించేవారు. వైసీపీ హయాంలో డిమాండ్‌ను బట్టి ఒక్కో స్టాల్‌కు రూ.5 వేలకు పైబడి నెలవారీ అద్దె విధించారు. దీంతో రైతులు అంతంత అద్దెలు చెల్లించలేక వెనుకంజ వేశారు. ఈ కారణంగానే పొన్నూరులో 22 స్టాల్స్ ఉండగా 6 మాత్రమే నిర్వహణలో ఉన్నాయి. ఇదే పరిస్థితి అన్ని రైతుబజార్లలోనూ నెలకొంది. అద్దెలు చెల్లించలేక అధిక శాతం మంది రోడ్డు మార్జిన్లు, కూడళ్లలో కూరగాయలు విక్రయిస్తున్నారు. రైతుబజార్లలో ధరలు పెరగడానికి అద్దె పెంపు కూడా ఒక కారణమని తెలుస్తోంది.

సస్యరక్షణతో మేలైన మిరప నారు

నరసరావుపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట మండలం ఉప్పలపాడులో మిరప నారు పెంపకంపై ఉద్యానశాఖ అధికారులు రైతులకు మెళకువలు తెలియజేశారు. గ్రామంలోని షెడ్ నెట్‌లో మిరప నారు పెంపకాన్ని వారు పరిశీలించారు. నారు పెంపకంపై రైతులకు శిక్షణ ఇచ్చారు. గుంటూరు లాం ఫాం మిరప శాస్త్రవేత్త డాక్టర్ సి.వెంకటరమణ, ఉద్యాన శాఖ జిల్లా అధికారి ఐ.వెంకట్రావు యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు.


మిరప నారును పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారులు

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఎత్తైన మడులలో నారును పెంచుకోవాలి. ఎకరాకు సరిపడే నారు కోసం ఒక మీటరు వెడల్పు, 40 మీటర్ల పొడవు, 15 సెం.మీ ఎత్తు, చుట్టూ 30 సెం.మీ వెడల్పు గల కాల్వలు ఏర్పాటు చేసుకొని నారుమళ్లను సిద్ధం చేసుకోవాలి. సెంటు నారుమడికి సూటి రకాల విత్తనం 650 గ్రాములు లేదా హైబ్రిడ్ రకాలు అయితే 100 గ్రాముల విత్తనం వాడినట్లయితే ఎకరాకు సరిపడే నారు వస్తుంది. సెంటు నారుమడికి విత్తే ముందు 1.5 కిలోల భాస్వరం, కిలో వేప పిండి వేసుకోవాలి.

విత్తన శుద్ధి..

మిరపలో విత్తన శుద్ధి చాలా కీలకం. మిరపలో వైరస్ తెగులు నివారణకు 150 గ్రాముల ట్రై సోడియం ఆర్థోఫాస్ఫేట్‌ను లీటరు మంచి నీటిలో కరిగించాలి. దీనిలో విత్తనం 20 నిమిషాలు నానబెట్టి, అనంతరం కడిగి విత్తనాన్ని నీడలో ఆరనివ్వాలి. ఆ తర్వాత ఇదే విత్తనానికి రసం పీల్చే పురుగ నివారణకు (నల్లి తప్ప) ఇమిడాక్లోప్రిడ్ 8 గ్రాములు కిలో విత్తనానికి పట్టించాలి. తెగుళ్ల నివారణకు ఇదే విత్తనానికి 3 గ్రాముల మ్యాంకోజెబ్, చివరగా ట్రైకోడెర్మా విరిడి అనే శిలీంద్రం పొడిని 5-10 గ్రాములు కిలో విత్తనానికి పట్టించి నారుమడిని విత్తుకోవాలి.

సస్యరక్షణ చర్యలు

మొలక వచ్చిన వారం తర్వాత నారుకుళ్లు రాకుండా మెటలాక్సిల్ 2 గ్రాములు లేదా కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి లేదా రిడోమిల్ ఎంజడ్ 2 గ్రా 1 లీటర్ నీటికి కలుపుకొని వారం రోజుల వ్యవధిలో 3 సార్లు నారుమడిపై పిచికారి చేయాలి. రసం పీల్చు పురుగు లేదా ఆకుముడత తెగులు నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా స్పైనోశాడ్ 0.3 మీ.లీ. లేదా డైఫెన్ తురాన్ 1.5 గ్రాములు లీటర్ లో కలుపుకొని పిచికారి చేసుకోవాలి.

విత్తు సమయం..

ఖరీఫ్ పంటకు జులై - ఆగస్టు, రబీ పంటకు అక్టోబర్ - నవంబర్ విత్తనాలను విత్తుకోవచ్చు. సాధారణ రకాలకు 40 - 45 రోజుల వయస్సు గల నారు, హైబ్రీడ్ రకాలకు ఇప్పటి నుంచి 30-35 రోజుల వయస్సు గల నారు నాటడానికి అనువుగా ఉంటుంది.

నర్సరీ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

నర్సరీ చట్టం- 2010 గురించి నర్సరీ యాజమానులకు జిల్లా ఉద్యాన అధికారి ఐ.వెంకట్రావు అవగాహన కల్పించారు. నర్సరీ చట్టం ప్రకారంగా జిల్లాలోని ప్రతి ఒక్క నర్సరీ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను, అదేవిధంగా ఉద్యాన అధికారుల వివరాలను వెల్లడించారు. ఎవరైనా నర్సరీ చట్టం అతిక్రమిస్తే.. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ఖరీఫ్ 2025-26 మిరప పంటకు ఇన్సూరెన్స్ కోసం ఎకరానికి రూ.360 ప్రీమియం చెల్లిస్తే రూ.90 వేల వరకు కవరేజ్ వరిస్తుంది. ఈ పథకానికి ఈ నెల 31 చివరి రోజు. మిరప పంట వేసే ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాల్సిందిగా జిల్లా ఉద్యానశాఖ అధికారి కోరారు.

ఒకే ఆధార్‌పై 150 విద్యుత్ మీటర్లు

- నాలుగేళ్లుగా ప్రభుత్వ పథకాలకు దూరం
- తొలగించాలని కోరినా.. పట్టించుకోని అధికారులు


ఫరీద్ సాయిబు, భార్య హుసేన్ బీ


అనుసంధానమైన మీటర్ల నంబర్లు

వినుకొండటౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ఆమె ఒక నిరు పేదరాలు. కూలీనాలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తల్లి ద్వారా సంక్రమించిన కొద్దిపాటి స్థలంలో చిన్న రేకుల షెడ్‌లో తల దాచుకుంటున్నారు. ఉన్న ఒక్క ఇంటికి 150 విద్యుత్ మీటర్లు ఉన్నాయని ఆ శాఖ అధికారులు నోటీసులు ఇవ్వడంతో కుటుంబ సభ్యులు కంగుతిన్నారు. వివరాలను పరిశీలిస్తే.. పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని హనుమాన్ నగర్‌కు చెందిన షేక్ ఇట్లా పురం హుసేన్‌బీ తన తల్లి ద్వారా సంక్రమించిన స్థలంలో రేకులు వేసుకుని కాలం గడుపుతున్నారు. ఆ ఇంటికి 21011 నంబరుతో విద్యుత్ మీటర్ ఉంది. నాలుగు సంవత్సరాల క్రితం హుసేన్‌బీ భర్త షేక్ ఇట్లాపురం ఫరీద్ సాయిబు పేరుతో ఉన్న ఆధార్ 218166 598432 నంబరుపై 150 విద్యుత్ మీటర్లు నమోదై ఉండడంతో వారు అవాక్కయ్యారు. వారికి ఇద్దరు సంతానం. మొదటి కుమార్తెకు అమ్మ ఒడి పథకం కోసం అధికారులు చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన ఫలితం లేక పోవడంతో నిరుత్సాహానికి గురయ్యారు. గత నాలుగు సంవత్సరాలుగా కరెంటు మీటర్లు గల ఇళ్లు చూపాలని, లేనిపక్షంలో తన ఆధార్ కార్డుపై నమోదైన 150 మీటర్లు తొలగించాలని పలుమార్లు అర్జీలు పెట్టుకున్నారు. అయినా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోలేదని ఆ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు తమ కుటుంబ సభ్యులకు లేని ఆ విద్యుత్ మీటర్ల వల్ల జరిగిన పొరపాటును సరిదిద్ది తమకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలని వేడుకుంటున్నారు.

ఎత్తిపోతలను పట్టించుకోరా?


మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు బ్రహ్మారెడ్డి, లక్ష్మీనారాయణ, నరేంద్ర కుమార్, ఎమ్మెల్సీలు ఆలపాటి, చంద్రగిరి, మర్రి రాజశేఖర్, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు

(5వ పేజీ తరువాయి)

పథకాలు మూలన పడినా పట్టించుకోక పోవడం దారుణమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ధ్వజమెత్తారు. బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి 20 గ్రామాలు ఖాళీ చేయిస్తారంటున్నారని బొల్లాపల్లి జడ్పీటీసీ రామావత్‌బీమీబాయి ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే సాగర్ కోసం భూములు త్యాగం చేశామని ఆవేదన చెందారు.

గ్రామాల్లోకి వచ్చిన కల్తీ విత్తనాలు

ఖరీఫ్ సీజన్ ఆరంభంలోనే గ్రామాల్లోకి కల్తీ విత్తనాలు వచ్చాయని రొంపిచర్ల జడ్పీటీసీ పిల్లి ఓబుల్‌రెడ్డి, అమరావతి ఎంపీపీ మేకల హనుమంతురావుయాదవ్ తెలిపారు. కల్తీ విత్తనాలు, పురుగు మందుల కేసులకు సంబంధించి ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పడం లేదని ఎమ్మెల్సీ ఏసురత్నం ఆక్షేపించారు. నకిలీ విత్తనాలు, పురుగు మందుల కంపెనీల ఎండీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లాం ఫాంలోని శాస్త్రవేత్తలతో సమావేశం ఏర్పాటు చేసి తెగుళ్ల సమస్యలకు పరిష్కారం చూపించడానికి వ్యవసాయ శాఖకు వచ్చిన ఇబ్బంది ఏమిటని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ప్రశ్నించారు.

కౌలు రైతులకు కార్డులేవి..

కృష్ణా డెల్టాలో 80 శాతం మంది కౌలు రైతులు ఉండగా 46 వేల మంది మాత్రమే ఉన్నట్లు చెప్తున్న అధికారులు కేవలం 2600 మందికి మాత్రమే ఇప్పటి వరకు సీసీఆర్ కార్డులు ఇచ్చారని ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఇలా అయితే కౌలు రైతుల ప్రయోజనాలు ఎలా కాపాడతారని ప్రశ్నించారు. కార్డుల ఈ-కేవైసీ నత్తనడకన సాగుతుందని పలువురు ధ్వజమెత్తారు. గుండెపోటు ఇంజక్షన్లు మాచర్లలో కూడా అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి కోరారు. నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రిలో మందులు లేవని జడ్పీటీ సీ ఓబుల్‌రెడ్డి ఆరోపించారు. గారపాడులో రెండున్నర ఎకరాల చెరువు ఆక్రమించి ప్రశ్నించిన వారిపై దౌర్జన్యం చేస్తున్నారని పెదకూరపాడు జడ్పీటీసీ స్వర్ణకుమారి ఆరోపించారు. అమరావతిలో రూ.8 కోట్ల జడ్పీ స్థలం ఆక్రమణకు గురైందని కో-ఆప్షన్ మెంబర్ షేక్ సర్దార్ హష్మీ తెలిపారు.

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★

రెండో షెడ్యూల్‌లో ఎన్సీ 24




నాగచైతన్య కథానాయకుడిగా కార్తీక్ దండు దర్శకత్వంలో ఓ చిత్రం (ఎన్సీ-24- వర్కింగ్ టైటిల్) తెరకెక్కుతోంది. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతోంది. శుక్రవారం హైదరాబాద్‌లో రెండో షెడ్యూల్‌ను ప్రారంభించినట్లు యూనిట్ తెలిపింది. నెలరోజుల పాటు సాగే ఈ షెడ్యూల్‌లో నాగచైతన్యతో పాటు ప్రధాన తారాగణం అంతా పాల్గొంటోంది. ఈ సందర్భంగా యూనిట్ నాగచైతన్య పోస్టర్‌ను విడుదల చేసింది. ఒక చేతిలో గొడ్డలి, మరో చేతిలో తాడుతో మాస్ లుక్‌లో నాగచైతన్య ఆకట్టుకున్నారు. ఈ చిత్రానికి అజనీష్ బి లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: రఘుల్ ధరుమాన్

వైరల్ వయ్యారి



గాలి జనార్దన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి కథానాయకుడిగా పరిచయమవుతున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'జూనియర్'. రాధాకృష్ణ దర్శకత్వంలో వారాహి చలనచిత్రం బేనర్‌పై రజనీ కొర్రపాటి నిర్మించారు. శ్రీలీల కథానాయిక. ఈ నెల 18న ఈ చిత్రం విడుదలవుతోంది. చిత్ర బృందం ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచింది. 'జూనియర్' నుంచి రెండో పాటను యూనిట్ శుక్రవారం విడుదల చేసింది. 'వైరల్ వయ్యారి' అంటూ సాగే ఈ గీతానికి కల్యాణ్ చక్రవర్తి సాహిత్యం అందించారు. దేవి శ్రీ ప్రసాద్ స్వరాలందించడంతో పాటు హరిప్రియతో కలసి ఆలపించారు. దేవి సంగీతంతో పాటు కిరీటి రెడ్డి, శ్రీలీల స్టెప్పులు ఈ పాటకు ప్రత్యేకాకర్షణగా నిలిచాయి. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: కె. కె. సెంథిల్ కుమార్

పల్లెటూరి సరదాలు



మనోజ్ చంద్ర, మోనిక టి, ఉషా బోనెల ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న గ్రామీణ నేపథ్య వినోదాత్మక చిత్రం 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. నటి, నిర్మాత ప్రవీణ పరుచూరి ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. రానా దగ్గుబాటి సమర్పణలో గోపాల కృష్ణ పరుచూరి, ప్రవీణ పరుచూరి నిర్మిస్తున్నారు. ఈనెల 18న థియేటర్లలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ ఈ చిత్ర టీజర్‌ని విడుదల చేశారు. మనోజ్ చంద్ర రికార్డ్ డ్యాన్స్ స్టూడియోని నడుపుతున్న యువకుడిగా కనిపించాడు. పల్లెటూరి జీవితాన్ని, సరదాలని అద్భుతంగా ఈ చిత్రంలో చూపించబోతున్నామని చిత్రబృందం పేర్కొంది.

జెన్కో జోరు.. రికార్డు స్థాయిలో విద్యుదుత్పత్తి

- మార్కెట్లో కొనకుండానే కరెంటు సరఫరా
- అందుబాటులోకి శ్రీశైలం జలవిద్యుత్
- మొత్తం 199.498 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి
- డిమాండ్‌కు సరిపడా అందడంతో.. బయట కొనుగోలు చేయని డిస్కంలు

అమరావతి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): బహిరంగ మార్కెట్లో విద్యుత్ కొనుగోళ్లకు వెళ్లకుండానే.. డిమాండ్‌కు సరిపడా కరెంటును ఏపీ జెన్‌కో ఉత్పత్తి చేస్తోంది. శుక్రవారం రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసింది. రాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థలు అందించిన సమాచారం మేరకు.. శుక్రవారం 199.498 మిలియన్ యూనిట్లను అవి ఉత్పత్తి చేశాయి. దీంతో.. మార్కెట్లో ఒక్క యూనిట్‌ను కూడా కొనుగోలు చేయకుండా డిస్కంలు డిమాండ్‌ను తట్టుకున్నాయి. శుక్రవారం ఏపీ జెన్కో ఆధ్వర్యంలోని థర్మల్ విద్యుత్కేంద్రాల్లో 78.015 మిలియన్ యూనిట్లు, జలవిద్యుత్కేంద్రాల్లో 19.869 మిలియన్ యూనిట్లు, జెన్కో సోలార్ కేంద్రాల్లో 1.588 మిలియన్ యూనిట్లు, సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్లు 10.938 మిలియన్ యూనిట్లు, ఐపీపీ (సెయిల్, హెచ్ఎన్‌పీసీఎల్) 37.945 మిలియన్ యూనిట్లు, పవన విద్యుత్ 57.946 మిలియన్ యూనిట్లు, ప్రైవేటు సోలార్ 18.383 మిలియన్ యూనిట్లు, అంతర్రాష్ట్ర ఉత్పత్తి 1.206 మిలియన్ యూనిట్లు.. మొత్తం 199.498 మిలియన్ యూనిట్లను విద్యుత్ సంస్థలు అందించాయి. డిమాండ్ కూడా అంతే ఉండడంతో డిస్కంలు మార్కెట్లో కొనుగోలు చేయలేదు. శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్కేంద్రంలో ఉత్పత్తి కొనసాగుతోంది. 720 మెగావాట్లు అందుబాటులోకి వచ్చింది. కృష్ణపట్నం థర్మల్ మూడో యూనిట్ నుంచి 750 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయింది. వీటితో కలిపే 199.498 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి జరిగింది. ఇంకోవైపు.. థర్మల్ విద్యుదుత్పత్తి బాగానే ఉన్నందున ప్లాంట్లలో బొగ్గు నిల్వలను ఇంకా పెంచాలని విద్యుత్ రంగ నిపుణులు చెబుతున్నారు. వీటీపీఎస్‌లో రోజుకు 41,500 మెట్రిక్ టన్నుల బొగ్గు అవసరం కాగా.. 13 రోజులకు సరిపడా 5,48,586 టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఆర్‌టీపీపీలో రోజుకు 28,500 టన్నులు అవసరం కాగా.. రెండున్నర రోజులకు సరిపడా 74,549 టన్నుల నిల్వలే ఉన్నాయి. కృష్ణపట్నం థర్మల్ ప్లాంట్‌లో రోజుకు 29,000 టన్నుల బొగ్గు అవసరం కాగా.. భారీగా 2,30,020 టన్నుల నిల్వలు ఉన్నాయి. సెయిల్‌లో రోజుకు 20,000 మెట్రిక్ టన్నుల బొగ్గుకు గాను 4,72,705 టన్నుల నిల్వలు ఉన్నాయి.

బకాయిలతో డిస్కంలు విలవిల..

రూ.7,562.48 కోట్ల బకాయిలు రాష్ట్ర డిస్కంలను భయపెడుతున్నాయి. నెలలోపే విద్యుత్ బకాయిలను తీర్చాలన్న నిబంధనలను దాటిన మొత్తాలు రూ.3,513.34 కోట్లు ఉన్నాయి. ఈ నెలలో చెల్లించాల్సిన బకాయిలు రూ.4,049.14 కోట్లు. ఈ మొత్తాలను తీర్చడానికి నిధుల కోసం డిస్కంలు అన్వేషణ ప్రారంభించాయి. అప్పులు తీర్చడానికి కొత్త అప్పులు చేయడానికి సిద్ధమవుతున్నాయి.

ఇక 'స్మార్ట్' రేషన్ కార్డులు

- ఏటీఎం కార్డుల్లా రూపకల్పన
- క్యూఆర్ కోడ్‌తో వివరాలు ప్రత్యక్షం
- పాత కార్డుల స్థానంలో కొత్త కార్డులు
- నేతల ఫొటోలు లేకుండా ముద్రణ
- ప్రభుత్వ అధికారిక చిహ్నం, లబ్ధిదారు ఫొటో ఉండేలా చర్యలు
- సిద్ధమవుతున్న కొత్త స్మార్ట్ కార్డులు
- వచ్చే నెలలో పంపిణీకి ఏర్పాట్లు



అమరావతి, జూలై 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రేషన్ కార్డుల రూపుమారుతోంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తయారవుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం కార్డులకు పార్టీ రంగులు పులిమేసి.. వాటిపై ఒకవైపు జగన్ బొమ్మ, మరోవైపు వైఎస్ రాజశేఖరరెడ్డి బొమ్మను ముద్రించి పంపిణీ చేసింది. ఇప్పుడు వాటికి స్వస్తి చెప్పి.. రాజకీయ పార్టీల రంగులు లేకుండా, నేతల బొమ్మలు ముద్రించకుండా కొత్త కార్డులను రూపొందిస్తున్నారు. పాత వాటి స్థానంలో ఈ కొత్త కార్డులు జారీ చేయడంతో పాటు ఇకపై కొత్తగా మంజూరు చేసే కార్డులన్నీ కూడా స్మార్ట్ కార్డులుగానే ఉండనున్నాయి. బ్యాంకు ఏటీఎం కార్డు తరహాలో క్యూఆర్ కోడ్‌తో ఈ స్మార్ట్ రేషన్ కార్డును రూపొందిస్తున్నారు. ఈ కార్డుల జారీకి పౌరసరఫరాల శాఖ ఇప్పటికే కసరత్తును పూర్తి చేసింది. స్మార్ట్ రేషన్ కార్డుపై ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం, మరోవైపు కార్డుదారు (కుటుంబ పెద్ద) ఫోటో ఉంటాయి. ఆ రేషన్ కార్డు నంబరు, రేషన్‌షాపు నంబరు తదితర వివరాలుంటాయి. కార్డు వెనుకవైపు లబ్ధిదారు కుటుంబ సభ్యుల వివరాలుంటాయి. ఈ స్మార్ట్ రేషన్ కార్డును రేషన్ డీలర్ల వద్ద ఉండే ఈ-పోస్ యంత్రాల సహాయంతో స్కాన్ చేస్తే ఆ కుటుంబానికి సంబంధించిన వివరాలతో పాటు రేషన్ సరుకుల వినియోగానికి సంబంధించిన పూర్తి సమాచారం ప్రత్యక్షమవుతుంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించే ఈ కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ముద్రణ కోసం ఏపీటీఎస్ ద్వారా టెండరు ప్రక్రియ పూర్తి చేశారు. ప్రస్తుతం ముద్రణ దశలో ఉన్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను వచ్చే నెలలో పంపిణీ చేసేందుకు పౌరసరఫరాలశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

2 లక్షల కుటుంబాలకు కొత్తగా లబ్ధి

రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 1.46 కోట్లకుపైగా కుటుంబాలకు రేషన్ కార్డులు ఉన్నాయి. వైసీపీ హయాంలో అర్హతలున్న నవదంపతులు, పేదలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నా అప్పటి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో లక్షల సంఖ్యలో దరఖాస్తులు మూలనపడి ఉన్నాయి. అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో అర్హులైనవారందరికీ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది. దీంతోపాటు తల్లిదండ్రుల నుంచి వేరుపడిన వారికి స్ప్లిట్ కార్డులు, ఉన్న రేషన్ కార్డులలో సభ్యుల చేర్పులు, తొలగింపులు, చిరునామాల మార్పులకు అవకాశం కల్పిస్తూ గత మే నెలలో దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. దీంతో ప్రతి జిల్లా నుంచి లక్షలాదిగా వచ్చిపడిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల కోసం 1,47,187 మంది దరఖాస్తులు చేసుకోగా.. వారిలో 89,864 మందికి కొత్త కార్డులు మంజూరు చేశారు. 38,046 మంది దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించారు. కుటుంబ విభజన (స్ప్లిట్) కార్డుల కోసం 1,43,745 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1,09,787 మందికి కొత్త కార్డులు మంజూరు చేశారు. 20,403 దరఖాస్తులను తిరస్కరించారు. ఇలా కొత్తగా మంజూరు చేసిన దాదాపు 2 లక్షల కొత్త రేషన్ కార్డులలోని లబ్ధిదారులకు సెప్టెంబరు నెల నుంచి రేషన్ సరుకులు పంపిణీ చేసే అవకాశం ఉంది. కొత్తగా వచ్చిన కార్డులతో రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.48 కోట్లకు చేరింది.

అవీ..ఇవీ..

హిందూ శ్మశానవాటిక అభివృద్ధి పనులు ప్రారంభం


పూర్తి మరమ్మతులతో రూపుదిద్దుకున్న హిందూశ్మశాన వాటిక

పంగులూరు, జూలై 4(ఆంధ్రజ్యోతి):మండలంలోని అలవలపాడు గ్రామ హిందూ స్మశానవాటిక అభివృద్ధి పనులను శుక్రవారం చేపట్టారు. 80సెంట్ల విస్తీర్ణం కలిగిన ఈ శ్మశానవాటిక వినియోగానికి ఆటంకంగా ఉన్న చిల్లచెట్లను తొలగించారు. పల్లంగా ఉన్న స్థలంమెరక చేసేందుకు 1500 ట్రక్కుల మట్టిని తరలించి చదునుచేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాల నిర్వహణకు ఎలాంటి ఆటంకం లేకుండా శ్మశానవాటికను సుందరంగా తీర్చిదిద్దారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ అనుమతితో శ్మశానవాటిక అభివృద్ధి పనులు పూర్తి చేయనున్నట్లు గ్రామ టీడీపీ నేత కోమటి ప్రసాద్ తెలిపారు.

కోలలపూడిలో 'సుపరిపాలనకు తొలిఅడుగు'


సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న టీడీపీ నేతలు

మార్టూరు, జూలై4 (ఆంధ్రజ్యోతి): టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా, 'సుపరి పాలన తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం టీడీపీ మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామంలో ప్రజలు ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రజల కోసం, కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. అంతేగాకుండా సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను వారికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు తాటి నాగార్జున, కందిమళ్ల కొండలరావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సివిల్ ఇంజనీర్ ఆత్మహత్యాయత్నం

- తీరం ఒడ్డున అపస్మారక స్థితిలోకి
- పర్యాటకులు గ్రహించి 108కు సమాచారం
- విషమంగా మార్టూరుకు చెందిన అనిల్ పరిస్థితి


అపస్మారక స్థితిలో అనిల్‌కుమార్

రామాపురం (చీరాల), జూలై 4 : రామాపురం సముద్రతీరంలో సివిల్ ఇంజనీర్ పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించాడు. అందిన వివరాల ప్రకారం మార్టూరు మండలం కోలలపూడి గ్రామానికి చెందిన బొబ్బేపల్లి అనిల్‌కుమార్ ఇటీవల సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. మరికొద్ది రోజుల్లో హైదారాబాదులో ఉద్యోగ ప్రయత్నాలకు వెళ్లనున్నాడు. అయితే ఏమి జరిగిందో తెలియదు గానీ, శుక్రవారం ఉదయం తండ్రి శ్రీనివాసరావును అడిగి బయటకు వెళుతున్నట్లు చెప్పి ద్విచక్ర వాహనంపై రామాపురం తీరానికి వచ్చాడు. ఈక్రమంలోనే శీతల పానియంలో పురుగు మందు కలుపుకొని తాగి అపస్మారక స్థితికి చేరాడు. అనంతరం మిత్రులకు ఫోన్ ద్వారా మిస్ యూ అంటూ సందేశం పంపి అపస్మారక స్థితికి చేరాడు. దీంతో ఒడ్డున పడి ఉన్న అనిల్ పరిస్థితి గుర్తించి పర్యాటకులు 108కు సమాచారం అందించారు. దీంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని హుటాహుటిన చీరాల ప్రాంతీయ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. అలాగే ఆయన తండ్రికి కూడా సమాచారం అందజేశారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

- చీరాల - స్వర్ణ రోడ్డులో ఘటన

చీరాల, జూలై 4 : ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు గాయపడిన ఘటన చీరాల-స్వర్ణ దారిలో శుక్రవారం చోటుచేసుకొంది. ఈ ఘటనకు సంబం ధించి బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇంకొల్లు మండలం ఇడుపులపాడుకు చెందిన అంది ప్రసాద్ తన బావమరిది బిక్కి నాగేశ్వరరావును ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని చీరాల వైపు వస్తున్నాడు. ఈక్రమంలో ఎదురుగా వేగంగా వస్తున్న గుర్తుతెలియని ద్విచక్ర వాహనం వీరిని ఢీకొంది. ప్రమాదంలో ప్రసాద్ ఎడమ కాలుకు తీవ్ర గాయం కాగా, నాగేశ్వరరావు శరీరంపై పలుచోట్ల స్వల్పగాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108 సహాయంతో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. వేగంగా వచ్చి ఢీకొట్టిన ద్విచక్రవాహనంపై యువకులు అక్కడి నుంచి అంతేవేగంగా పారిపోయారు. ఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలి

పర్చూరు, జులై 4 (ఆంధ్రజ్యోతి) : కౌలు రైతులందరికీ కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కౌలు రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు అన్నారు. శుక్రవారం స్థానిక రామానాయుడు ప్రెస్‌వేల్ఫేర్ అసోషియేషన్ హాల్‌లో కౌలు రైతుసంఘం విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహించి ప్రతి కౌలు రైతుకు రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించటంలో ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. మిర్చిరైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని కౌలు రైతులకు వర్తింపజేయాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. సమావేశంలో టి.శేషయ్య, రైతుసంఘం ఉపాధ్యక్షులు బండి శంకరయ్య, కౌలురైతుసంఘం జిల్లా నాయకులు పి.కొండయ్య, భాను పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా ప్రభుత్వ భవనాలు

- వృథా అవుతున్న కోట్లాది రూపాయల ప్రజాధనం
- గత ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతోనే ఈ దుస్థితి


కప్పుదశలో నిలిచి ఉన్న రైతు సేవా కేంద్రం

బల్లికురవ, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : కోట్ల రుపాయలతో గ్రామాల్లో చేపట్టిన ప్రభుత్వ భవనాలు ఆలంకారప్రాయంగా ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో పనులు అసంపూర్తి దశలో నిలిచి ఉన్నాయని కాంట్రాక్టర్లు పేర్కొంటున్నారు. ప్రతి గ్రామంలో లక్షలు మంజురు చేసినా, నేటికీ పనులు పూర్తికాలేదు. దీంతో ఇప్పుడు ప్రభుత్వ భవనాలు ప్రజలకు ఉపయోగపడకపోవడంతో పాటు నిధులు దుర్వినియెగం కూడా అయ్యాయని పలువురు అరోపిస్తున్నారు.

బల్లికురవ మండలంలోని 21 గ్రామ పంచాయతీలు ఉండగా 20 గ్రామ సచివాలయాలు ఉన్నాయి. సచివాలయాలు ఉన్న అన్ని గ్రామాలలో, రైతుసేవా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లీనిక్‌ల భవనాలను గత వైసీపీ ప్రభుత్వం కేటాయించింది. ఒక్కో గ్రామానికి రూ. 79 లక్షలను మంజురు చేసింది. ఈ నిధులు సకాలంలో ఇవ్వకపోవడంతో సగంపైన గ్రామాలలో ప్రభుత్వ భవనాల పనులు అసంపూర్తిగా నిలిచి ఉన్నాయి. కొన్ని గ్రామాలలో కప్పుదశలో మరి కొన్ని గ్రామాలలో వివిధ దశల్లో భవనాలు ఉన్నాయి. వీటికి స్వల్ప నిధులు కేటాయిస్తే తిరిగి భవనాలు అన్ని వినియెగంలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. మండలంలోని వైదన గ్రామంలో రైతు సేవాకేంద్రం శ్లాబు వేసి వదిలేశారు. కొమ్మినేనివారి పాలెం గ్రామంలో రైతుసేవా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లీనిక్ భవనాలు గ్రామానికి దూరంగా నిర్మాణ పనులు చేపట్టి కప్పువేసి పనులు నిలిపివేశారు. వల్లాపల్లి గ్రామంలో విలేజ్ హెల్త్‌క్లీనిక్ భవనానికి ప్లాస్టింగ్ చేయాల్సి ఉంది. అంబడిపూడి గ్రామంలో సచివాలయ భవనం, ప్లాస్టింగ్ చేయగా రైతుసేవా కేంద్రం కప్పు వేసి పనులు నిలిపి వేశారు. కొణిదెన గ్రామంలో సచివాలయ, రైతుసేవా కేంద్రం భనవాలు అసంపూర్తిగా నిలిచి ఉన్నాయి. చెన్నుపల్లి గ్రామం లో సచివాలయ, రైతుసేవా కేంద్రం భనవాల పనులు నిలిచి ఉన్నాయి. ఉప్పుమాగు లూరు రెండవ సచివాలయం, వెలమవారిపాలెం, కొత్తూరు, కూకట్లపల్లి, ఎస్ఎల్ గుడిపాడు గ్రామాలలో కూడా ప్రభుత్వ భవనాల పనులు అసంపూర్తిగా నిలిచి ఉన్నాయి. ముందు మందు ఈ భవనాలను వినియెగంలోకి తీసుకు రాకపోతే ప్రారంభించకుండానే శిథిలావస్థకు చేరే ప్రమాదం ఉందని ప్రజలు వాపోతున్నారు. గతంలో పనులు చేసిన వైసీపీ కాంట్రాక్టర్లు తిరిగి మరలా భవనాల పనులు చేసేందుకు ఇష్టంగా లేరని అధికారులు పూర్తిస్థాయిలో నిధుల వినియోగంపై విచారించి, వెంటనే అసంపూర్తి పనులతో నిలిచి ఉన్న ప్రభుత్వ భవనాల పనులు పూర్తి చేయించి ప్రజలకు ఉపయెగపడేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కొన్ని గ్రామాలలో ప్రభుత్వ భవనాలు లేక అద్దెభవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు పని చేస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రైతుసేవా కేంద్రాలకు అద్దెలను ప్రభుత్వం చెల్లిస్తుందని ప్రజలు పేర్కొంటున్నారు.



అంబడిపూడిలో తుదిదశ నిర్మాణంలో వదిలేసిన సచివాలయ భవనం, వైదనలో ఆలంకార ప్రాయంగా ఉన్నరైతు సేవా కేంద్రం

స్ఫూర్తిప్రదాత కొణిజేటి రోశయ్య


రోశయ్య విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, జూలై 4 :స్ఫూర్తి ప్రదాత కొణిజేటి రోశయ్య అని, చీరాల అభివృద్ధిలో ఆయనది చెరగని ముద్ర అని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. శుక్రవారం చీరాలలో ఆయన జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంజీసీ క్లాత్ మార్కెట్ వద్ద రోశయ్య విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చీరాలలో రెండు దఫాలు ఎమ్మెల్యేగా పనిచేసి ఎనలేని సేవలు అందించినట్లు చెప్పారు. అంతేకాకుండా అన్ని సామాజిక వర్గాల మన్ననలు పొందారన్నారు. ఎమ్మెల్యేతో పాటు పలువురు నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు హాజరయ్యారు.


అద్దంకిలో నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్యులు

అద్దంకిటౌన్ : మాజీ ముఖ్యమంత్రి కోణిజేటి రోశయ్య 92వ జయంతి సందర్భంగా శుక్రవారం అద్దంకిలోని పాత గాంధిబొమ్మ కూడలిలోని రోశయ్య విగ్రహానికి అద్దంకిలోని ఆర్యవైశ్య సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకుడిగా, సీఎంగా, గవర్నర్‌గా రోశయ్య చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు నాగమల్లి గుప్తా, ఉటుకూరి రామకోటేశ్వరరావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, సుబ్బారాయుడు, పద్మేష్, చిన్ని, రఘురామగుప్తా, బాబు తదితరులు పాల్గొన్నారు.

పశుపోషకులకు దాణా పంపిణీ


పశువుల దాణాను పంపిణీ చేస్తున్న శ్రీనివాసరావు

మార్టూరు,జూలై 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బొల్లాపల్లి గ్రామంలో శుక్రవారం పశుపోషకులకు 50 శాతం రాయితీతో పశువులదాణాను మార్టూరు ఏడీ డాక్టరు ఆర్. శ్రీనివాసరావు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని 3 వేల గొర్రెలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడీ శ్రీనివాసరావు రైతులు, పశుపోషకులతో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి పశువైద్యాధికారి మాధవీలత అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏడీఆర్ శ్రీనివాసరావు రైతులతో మాట్లాడారు. పశుసంపదను పెంచవలసిన అవసరం ఉందన్నారు. గొర్రెలకు ఎలాంటి వ్యాధులు రాకుండా కాపాడుకోవాలన్నారు. అందుకు ప్రభుత్వపరంగా తమ సహకారం ఉంటుందన్నారు. అదేవిధంగా గేదెల పెంపకం కూడా పెరగాలన్నారు. కార్యక్రమంలో అభ్యుదయ రైతు వీరవల్లి కృష్ణమూర్తి, గోపాలమిత్ర బషీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలి


సీసీరోడ్లను ప్రారంభిస్తున్న మంత్రి రవికుమార్

సంతమాగులూరు జూలై 4 (ఆంధ్రజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా, మండలంలోని కామేపల్లి గ్రామానికి శుక్రవారం విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వచ్చి ఉన్నారు, గ్రామంలో ఇటీవల రూ.40 లక్షలతో నూతనంగా నిర్మితమైన అంతర్గత సీసీరోడ్డును ప్రారంభించారు, అలాగే గ్రామంలో ఎంతోకాలంగా నీటి కోసం ఇబ్బందులు పడుతున్న ఎస్సీ కాలనీకి రూ.43 లక్షలతో నిర్మించనున్న జలజీవన్ మిషన్ పథకానికి శంకుస్థాపన చేశారు, గ్రామంలో ప్రభుత్వ పథకాలు అమలు తీరిపై ఇంటింటా తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు, ప్రభుత్వం పథకాలు అమలు తీరుపై గ్రామంలోని ప్రజలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో కొందరికి గ్యాస్ డబ్బులు, తల్లికి వందనం, పడలేదని తెలుసుకొని వారికి సంబంధించిన అధికారులకు సూచించి వారి సమస్య వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు, గ్రామంలో స్థానికంగా గ్రివెన్స్ నిర్వహించి వినతులను స్వీకరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పతి పేద వాడికి ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు అదు లు ఆయన ప్రతి వారికి అందేవిధంగా చూడాలని అధికారులకు నాయకులకు తెలియజేశారు, ప్రజలకు ఏ కష్టం రాకుండా నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నాడు. అని అలాగే అధికారులు కూడా ప్రజలకు పథకాలు అందుతున్నాయా లేదా అనే దానిపై దృష్టిపెట్టాలని సూచించారు, గ్రామంలో ఏడుగురు దివాంగులకు ట్రైస్కూటీలను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఈఈ జేఈ మస్తాన్‌రావు, తహసీల్దార్ రవిబాబు, ఎంపీడీఓ జ్యోతిర్మయి, మార్కెట్ యార్డ్‌చైర్మన్ తేలపోలు రమేష్, చేవూరు వాసిరెడ్డి, గ్రామ సర్పంచి గుండపనేని సురేష్, సత్యం, ఏడుకొండలు, చింత రామారావు, ఆలూరి శ్రీనివాసరావు, చిన్న గాలియ, గురుయాదవ్,, తదితర అధికారులు ఆయా గ్రామాల సర్పంచులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలి



నిరసన తెలుపుతున్న కార్మికులు

చీరాల, జూలై 4 : ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపాలని ఏపీపీ టీడీ ఎంప్లాయిస్ యూని యన్ జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్రావు, చీరాల డిపో కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. యూనియన్ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు శుక్రవారం డిపోలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ఉద్యోగులందరికీ ఉద్యోగోన్నతి కల్పించా లన్నారు. విద్యుత్ బస్సులు ఆర్టీసీ ద్వారానే నడపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిపో అధ్యక్షులు శ్రీనివాసరావు, రవి, మహిళా ఉద్యోగులు సునీత, సుజాత, పుష్పవల్లి, కుసుమకుమారి పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారించాలి

అద్దంకిటౌన్, జూలై 4(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కార్మికుల వివిధ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని ఏఐటీయూసీ నాయకులు అన్నారు. శుక్రవారం ఆర్టీసీ డిపో ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వహీద్ మాట్లాడుతు సీఎం వద్ద ఉన్న ఉద్యోగోన్నతుల ఫైల్‌ను వెంటనే అనుమతివ్వాలని, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, వాటిని ఆర్టీసీ సిబ్బందితోనే నడిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ డీవీ బకాయిలు, 11వ పీఆర్‌సీ అరియర్స్ 24 నెలల బకాయిలను వెంటనే ఉద్యోగులకు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శివశంకర్, చిరంజీవి, కార్మికులు పాల్గొన్నారు.

రేపు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాక్సిన్

అద్దంకిటౌన్, జూలై 4(ఆంధ్రజ్యోతి): అద్దంకిలోని ఏరియా పశువైద్యశాలలో ఈ నెల 6న జోనోసిస్ డే కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైద్యశాల ఏడీ డాక్టర్ కేవీ.బ్రహ్మయ్య శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా అద్దంకి పట్టణం, పరిసర గ్రామాలలోని పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాక్సిన్ వేయనున్నట్లు తెలిపారు. పశువుల నుంచి మనుషులకు, మనుషుల నుండి పశువులకు సంక్రమించే వ్యాధులను జోనోటిక్ వ్యాధులు అని పిలుస్తారని, రేబిస్, బ్రూసెల్లోసిస్, ఆంత్రాక్స్, క్యూ ఫ్రీవర్ వంటి వ్యాధులను జోనోటిక్ వ్యాధులు అని ఈ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పెంపుడు కుక్కలకు ప్రాణాంతకమైన రేబిస్ వ్యాధి రాకుండా ఉచితంగా వ్యాక్సిన్ వేయించుకుకోవాలని తెలిపారు.

తండ్రి కుమారుడు కత్తెరతో దాడి

- పింఛన్ డబ్బులు ఇవ్వలేదని ఘాతుకం

అద్దంకి,జూలై4(ఆంధ్రజ్యోతి): వృద్ధాప్య పింఛన్ డబ్బులు ఖర్చులకు ఇవ్వాలని తండ్రిపై కుమారుడు కత్తెరతో దాడి చేసిన ఘటన పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో చోటుచేసుకొంది. పట్టణంలోనిసాయిబాబా మందిరం సమీపంలో బాబాగుడి సమీపంలో నివాసం ఉండే వృద్ధుడు కమలనాథం స్థానిక మున్సిపల్ కార్యాలయం పక్కన రోడ్డులో చెప్పుల దుకాణం నిర్వహించుకుంటు జీవనం వెళ్లదీస్తున్నాడు. ఆయన కమారుడు నాగాంజనేయులు ఒంటిరిగా వేరుగా ఉంటున్నాడు ఇద్దరి మధ్య గతంలో పలు సార్లు గొడవలు జరిగాయి.. కమలనాథంకు ఇటీవల వృద్ధాప్య పింఛన్ డబ్బులు వచ్చాయి. శుక్రవారం మధ్యాహ్నం మున్సిపల్ కార్యాలయం పక్కరోడ్డులో చెప్పుల దుకాణంలో ఉన్న కమలనాథం వద్దకు కొడుకు వచ్చి ఖర్చులకు డబ్బులు ఇవ్వాలని అడిగాడు. ఇచ్చేందుకు ఆయన నిరాకరించడంతో కత్తెరతో దాడి చేశాడు. దీంతో పలు చోట్ల గాయాలు అయ్యాయి. స్థానికులు కమలనాథంను ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు.

ప్రజాసమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం


అర్జీలు స్వీకరిస్తున్న నాయకులు

చీరాల, జూలై 4 : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు పలువురు నాయకులు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన పెన్షన్ల కోసం 50, నివేశన స్థలాలు 100, ఇతర సమస్యలు 5 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో మించాల సాంబశివరావు, గంజి పురుషోత్తం, ఆదినారాయణ, పద్మిని తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

కారంచేడు(పర్చూరు), జులై 4 (ఆంధ్రజ్యోతి) : నేడు కారంచేడు మండల సర్వసభ్య సమావేశం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు అధ్యక్షతన ఉదయం 10గంటలకు జరుగుందని ఎంపీడీవో నేతాజీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా మోహనరంగా జయంతి


చినగంజాంలో కేక్ కట్ చేస్తున్న కాపు నేతలు

పర్చూరు, జులై 4 (ఆంధ్రజ్యోతి) : దివంగత నేత వంగవీటి మోహనరంగా జయంతిని పర్చూరులో కాపు నేతలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బొమ్మల కూడలిలోని వంగవీటి విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు వంగవీటి గొప్పతనాన్ని కొనియాడారు. కార్యక్రమంలో కోటా శ్రీనివాసరావు, కారంపూడి సందీప్ తేజ, తులసి అప్పారావు, దీర్ఘాల రమేష్ నాయుడు, రంగిశెట్టి అంజనేయుడు, కోట.హరిప్రసాద్, ఒగ్గిశెట్టి నరసింహం, కఠారి శ్రీదర్‌బాబు, మోహన్, శీలం కుమార్, కందా సరేంద్రబాబు, తులసి శ్రీనివాసరావు, తోట మణి, కాయల అజేయ్, తులసి నాగు, గోగుల శ్రీను, మారుతి, సతీష్ అచ్చికోలు, దాసరి సాంబయ్య పాల్గొన్నారు.


పర్చూరులో నివాళి అర్పిస్తున్న నేతలు

చినగంజాం : విజయవాడ మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా 78వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సోపిరాల గ్రామంలో మాజీ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ టీఎస్ఆర్.అంజనేయులు ఆధ్వర్యంలో గ్రామకూటమి నాయకులు మోహన రంగా జయంతి వేడుకల జరిపారు. స్థానిక సోపిరాల రంగా సెంటర్‌లోని ఆయన విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళిలర్పించారు. అనంతరం కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో తుమ్మల పెంట సీతారామయ్య, ఆమంచి వెంకటసుబ్బారావు, టీ.జయరావు, సందు శ్రీనివాసరావు, చెరుకూరి రాఘవయ్య, పర్వతరెడ్డి .నరేంద్ర నాథ్, పి.హరిబాబు, శిఖరం కోటయ్య, ఎన్.హరనాథ్‌బాబు, పల్ల పోలు లక్ష్మీనారామణ, సందు శ్రీరామ్, గంటా చెన్నయ్య, పి.పార్ధసారిధి, పి.పద్మనాభయ్య, శిఖరం రాంబాబు, నరహరి శ్రీనివాసరావు, టీ.సతీష్ కుమార్, ఎన్.గోపినాథ్, టీ.సుబ్బారావు, ఎ.శ్రీనివాసరావు, మోహనరావు, టీ.బాపయ్య, పాల్గొన్నారు.

పంగులూరు :మండలంలోని చందలూరు గ్రామంలో వంగవీటి మోహనరంగా 78వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఊరచెరువు సమీపంలోని మోహనరంగా విగ్రహానికి స్థానిక నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రేపల్లె సురేష్, కసుకుర్తి సత్యనారాయణ, వట్టెం శేషయ్య, కనకచంద్రరావు, పాలెపు వీరాంజనేయులు, లక్ష్మయ్య, అనంతరాధాకృష్ణ, అంకమ్మ పంతులు పాల్గొన్నారు.

కౌలు.. కనికరిస్తారా?

(5వ పేజీ తరువాయి)

పెట్టుకున్న కౌలు రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు. గతేడాది కూడా రుణాల విషయంలో తీవ్ర అన్యాయమే జరిగింది. గతేడాది బ్యాంకులకు నిర్దేశించిన రుణ లక్ష్యాలు ఆచరణలోకి వచ్చేసరికి తీసికట్టుగా ఉన్నాయి. బాపట్ల జిల్లాలో కేవలం రూ.48 కోట్లకు పరిమితమైతే, గుంటూరు జిల్లాలో రూ.32 కోట్లు, పల్నాడు జిల్లాలో రూ.40 కోట్ల వద్దే కౌలు రుణాలు ఆగిపోయాయి. పద్దు ప్రకటించే సమయంలో ప్రకటించిన రుణ గణాంకాల్లో 25 శాతం చేరుకోవడంలో కూడా బ్యాంకులు సఫలం కాకపోవడం కౌలు రైతులపై వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. బ్యాంకులు రుణాలు అందించడానికి సీసీఆర్‌సీ కార్డే ప్రామాణికమని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఆ కార్డుల జారీలో క్షేత్రస్థాయిలో ఎక్కడికక్కడ తీవ్ర జాప్యం జరుగుతోంది. ఒకవేళ కార్డు ఉన్నప్పటికీ బ్యాంకులు పట్టించుకోవడం లేదని కౌలురైతులు ఆరోపిస్తున్నారు. రేపోమాపో ప్రభుత్వం విడుదల చేసే అన్నదాత సుఖీభవ నిధుల విషయంలో కూడా కౌలు రైతుల ఊసే లేకపోవడం వారిని మరింత ఆందోళనకు గురి చేస్తోంది.

నెలవారీ సమీక్షలు చేస్తేనే..

రుణాల విషయంలో బ్యాంకర్లకు ఆదేశాలకే ప్రభుత్వం పరిమితమవుతుంది. వాటి పురోగతిని పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. రుణాల విషయంలో కౌలు రైతుల గంపెడాశలు పెట్టుకుని ఉన్నారు. గతేడాది సీసీఆర్‌సీ కార్డులను రికార్డు స్థాయిలో ప్రభుత్వం అందించింది. కానీ రుణాల విషయంలో మాత్రం వెనకడుగుగానే ఉంది. రకరకాల కొర్రీలతో రుణాల విషయంలో బ్యాంకులు కౌలు రైతులను కనికరించడంలేదు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఆదేశాలతో సరిపెట్టకుండా కౌలు రైతులకు అందించే రుణాల విషయంలో నెలవారీ సమీక్షలు జరిపి బ్యాంకులను జవాబుదారీ చేస్తే తప్ప న్యాయం జరగదు.

సమన్వయం లేక ఇక్కట్లు...

సీసీఆర్‌సీ కార్డులు మొదలుకుని బ్యాంకులు అందించే రుణాల వరకు భూ యజమానులకు అవగాహన కల్పించి కౌలు రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వం పదేపదే వ్యవసాయశాఖకు సూచిస్తోంది. కానీ ఆచరణలో ఈ దిశగా ప్రయత్నాలు జరిగిన దాఖలాలు కనబడడం లేదు. సీసీఆర్‌సీ కార్డుల జారీలో రెవెన్యూ, వ్యవసాయశాఖ పరస్పరం నిందించుకుంటుంటే, రుణాల విషయంలో తమతో వ్యవసాయశాఖ సమన్వయం చేసుకోవడం లేదని బ్యాంకర్లు చెబుతున్నారు. ఇలా ఒకరిమీద ఒకరు కుంటిసాకులు చెప్పుకుంటూ కౌలు రైతులకు మేలు చేయాలనే ప్రభుత్వ ఉద్దేశాలకు తూట్లు పొడుస్తున్నారు.

రైతుల్లేని బజార్లు

(5వ పేజీ తరువాయి)

మార్కెట్‌లో చోటుచేసుకునే పరిణామాలతో రైతుబజార్లకు రోజురోజుకు వినియోగదారుల నుంచి ఆదరణ తగ్గిపోతోంది. చిన్న రైతులకు అధిక ఆదాయం లభించేలా వినియోగదారులకు తక్కువ ధరకు నాణ్యమైన కూరగాయలు అందేలా 1999లో రైతు బజార్లను అప్పటి టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే గత ప్రభుత్వాలు రైతుబజార్లను ప్రత్యేకంగా అభివృద్ధి చేశాయి. గత వైసీపీ పాలకులు రైతుబజార్లపై శీతకన్నేశారు. దీంతో ప్రస్తుతం రైతులు తగ్గి దళారులు, ప్రైవేటు వ్యాపారులు రంగ ప్రవేశంతో క్రమేణా రైతు బజార్ల ప్రాభవం తగ్గిపోయాయి. సిఫార్సులతో స్టాల్స్ దక్కించుకున్న ప్రైవేటు వ్యాపారులు ధరలు ఇష్టారాజ్యంగా పెంచి విక్రయిస్తున్నారు. మార్కెట్లలో జరిగే తూకాల్లో మోసాలు ఇక్కడ కూడా ఉంటున్నాయి. కూరగాయల నాణ్యత అంతంతే. దీంతో వినియోగదారులు రైతు బజార్ల వైపు చూడడం లేదు. వినియోగదారుల వద్దకే కూరగాయలు సరఫరా చేయాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన సంచారవాహనాలు గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఎక్కడా కానరావడం లేదు. ఈ రైతు బజార్ల వాహనాలు మరమ్మతులు, నిర్వాహణ లోపంతో నిలిచిపోయినట్లు సమాచారం. తెనాలిలో 3, మరో మూడు మినీ రైతు బజార్లు, పొన్నూరులో ఒకటి, మంగళగిరి, చిలకలూరిపేట, సత్తెనపల్లిలో రైతు బజార్లు ఉండగా ఒక్కో రైతు బజార్లో రోజుకు 30 నుంచి 100 క్వింటాళ్ల వరకు విక్రయాలు జరుగుతున్నాయి. రైతు బజార్లలో సౌకర్యాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి.

ఘనంగా మన్నెం వీరుడు అల్లూరి జయంతి

అద్దంకిటౌన్, జూలై 4(ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో శుక్రవారం మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. సీతారామరాజు విప్లవ పోరాటాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు శివధర పూర్ణచంద్రరావు, మాజీ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య, లేవి ప్రసాద్, అంజాద్ బాషా, మొహమ్మద్ రఫీ, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

మాన్యం ప్రజలకు అండగా నిలిచి, స్వాతంత్ర్య ఉద్యమాన్ని వీరోచితంగా నడిపించిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని కళాశాల ప్రిన్సిపాల్ యు. కోటేశ్వరమ్మ అన్నారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన డి.గంగాధర్ ఏజీపీ వై. రమేష్‌బాబు, అధ్యాపకులు బుజ్జిబాబు, డాక్టర్ జి.ఆనంద్‌బాబు, కే.రాజేశ్వరి, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్‌కె. బాజీ, విద్యార్థులు పాల్గొన్నారు.





అద్దంకి, మార్టూరులలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

మార్టూరు: మండలంలోని రాజుగారి పాలెం గ్రామంలో క్షత్రియ యూత్ సభ్యులు, ఆధ్వర్యంలో గ్రామస్థులు, రోటరీసభ్యులు కలిసి అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన కూడలిలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తరువాత గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో క్షత్రియ యూత్ సభ్యులు విద్యార్థులకు బిస్కట్లును, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉప్పలపాటి తిరుపతిరాజు, ఉప్పలపాటి వెంకటరామరాజు, ఉప్పలపాటి అచ్చిరాజు, దాట్ల ప్రసాద్, దాట్లసుధాకర్, వేజెండ్ల వెంకటేశ్వర్లు, రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరరావు, గోనుగుంట్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



చీరాలలో నివాళి అర్పిస్తున్న కూటమి నాయకులు

బల్లికురవ : స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతిని శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రవినాయక్ అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీ ల్దార్ రవికుమార్, ప్రహర్ష, పలు గ్రామాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

చీరాల : స్వాతంత్ర్య సమర యోధులు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కొండయ్య క్యాంపు కార్యాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ఆయన విప్లవ స్ఫూర్తిని కొనియాడారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భిక్షాలు, నాయకులు వెంకటకుమార్, శ్రీనివాస్, భగవాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో అల్లూరి జయంతి వేడుకలు నిర్వహించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఇంకొల్లు,జూలై 4, (ఆంధ్రజ్యోతి) : ప్రజాసంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతోందని పలువురు టీడీపీ నాయకులు అన్నారు. మండలంలోని గంగవరంలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి సంక్షేమ పథకాల అమలు తీరును వివరిస్తూ, కరపత్రాలు పంచారు.కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ గుంజి వెంకట్రావు, పాలేరు రామకృష్ణ,కరి శ్రీనివాసరావు, వలేరు మార్క్,కరి వీరాంజనేయులు, నాదేండ్ల రామకృష్ణ, బోడెంపూడి సుబ్బారావు,కరి నాగేంద్రం, నగరాజకుమారి నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

అమ్మవారికి ఆషాడ సారే సమర్పణ

ఇంకొల్లు,జూలై 4, (ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు గ్రామదేవత పద్మాలంకమ్మ తల్లి అమ్మవారికి శుక్రవారం ఆషాడ మాస సారెను భక్తులు సమర్పించారు. అమ్మవారికి భక్తులు పొంగళ్లు నైవేద్యంగా సమర్పించారు. మేళతాళాలు డప్పువాయిద్యాలు మధ్య అమ్మవారికి ఘనంగా సారె సమర్పించి ఘనంగా పూజాకార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆషాడమాసం సందర్భంగా



అమ్మవారి అలంకరణ

వేగంగా కల్వర్టు నిర్మాణం



వేగంగా సాగుతున్న నిర్మాణ పనులు

ఇంకొల్లు, జూలై 4, (ఆంధ్రజ్యోతి): ఇంకొల్లు ఆర్టీసీ బస్టాం డు నుంచి కడవకుదురురోడ్డుకు వెళ్ల రహదారిలో మురుగు కాలువపై నూతనంగా నిర్మిస్తున్న కల్వర్ట్ పనులు వేగంగా సాగుతున్నాయి. ఇక్కడి కల్వర్టు శిథిలావస్థకు చేరడంతో మండల పరిషత్ నిధులు రూ.9.20లక్షలతో నూతన నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం నిర్మాణం శ్లాబ్ దశకు చేరింది. శుక్రవారం ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ జ్యోతి పనులు పరిశీలించారు. నాణ్యతతో పనులు చేస్తున్నామని త్వరలో పనులు పూర్తి చేయనున్నట్లు ఆమె తెలిపారు.

ఉపాధ్యాయుని వినూత్న ప్రచారం

పర్చూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించా లని ఉపాధ్యాయుల వినూత్న ప్రచారం తల్లిదండ్రులను ఆకట్టుకునే విధంగా సాగుతోంది. పర్చూరు మండలం అడుసుమల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది శుక్రవారం మైక్‌తో గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్ల నమోదు కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు నిర్మలకుమారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆవాస ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన ఉచితవిద్య అందుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో శిరాం శ్రీనివాసరావు, రాఘవరెడ్డి, రవి, నారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు సాయం

మార్టూరు, జూలై4(ఆంధ్రజ్యోతి): మార్టూరులోని సుగాలితండాకు చెందిన అనారోగ్యంతో చిలకలూరిపేటలోని ప్రవేటు ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న భుక్యా చిలకమ్మ అనే ఒంటరి మహిళకు శుక్రవారం హెల్పింగ్ హాండ్స్ వారు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో కమిటి అధ్యక్షులు పఠాన్ ఖాదర్‌వలి,జంపాని శ్రీనివాసరాజు,ఎస్‌కె హబీబా,శిల్పాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు డెంగ్యూపై అప్రమత్తంగా ఉండాలి

చినగంజాం, జూలై 4(ఆంధ్రజ్యోతి) : డెంగ్యూవ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చినగంజాం పీ.హెచ్.సీ వైద్యాధికారి సీ.హెచ్.సిరివెన్నెల అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, చినగంజాం గ్రామంలో డెంగ్యూవ్యాధి నివారణపై శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇంటిపరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరవన్నారు. దోమకాటుకు గురి కాకుండా దోమ తెరలు వాడాలని సూచించారు. 'ఫ్రైడే డ్రై డే' రోజు ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చేయాలని, నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వాలు పెరుగుతాయని వాటిని గుర్తించి ఎబెట్ ద్రావణంతో పిచికారి చేయాలని అన్నారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యశాలకు వచ్చి చికిత్స చేయించుకోవాలని సూచించారు. మానసిక వైద్య నిపుణులు డాక్టర్ సందీప్ మాట్లాడుతూ ప్రతి మొదటి శుక్రవారం మానసిక వ్యాధిగ్రస్తులు పీహెచ్‌సీకి వచ్చి చికిత్స చేయించుకోవాలన్నారు. తెలిపారు. పొగాకు, గుట్కా వాడటం వలన వచ్చే అనర్థాలపై ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఎం.చిరంజీవి, హెల్త్ అసిస్టెంట్ నర్రా మురళి, ఎంఎన్‌వో సుబ్బారావు, వైద్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

మురుగుశుద్ధి కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు

- స్థలపరిశీలన, భూమిపత్రాల అప్పగింత

పంగులూరు, జూలై 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని తూర్పు కొప్పెరపాడు గ్రామంలో మురుగుశుద్ధి కర్మాగారం ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు. దీని నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ భూమిని శుక్రవారం తహసీల్దార్ సింగారావు ఎంపీడీవో కె.స్వరూపారాణి ఇతర అధికారులతో కలసి పరిశీలించారు. గ్రామ సర్వేనెంబరు 299లో ఎకరా విస్తీర్ణంలోని ప్రభుత్వ భూమిని కర్మాగార నిర్మాణానికి కేటాయించారు. ఇందుకు సంబంధించిన ధ్రువపత్రాలను తహసీల్దార్ సింగారావు ఎంపీడీవో స్వరూపారాణికి అందచేశారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివయ్య, స్థానిక టీడీపీ నేత ఎనికపాటి శ్రీనివాసరావు, గ్రామ వీఆర్‌వో, సర్వేయర్‌తో పాటు పంచాయితీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



భూమిపత్రాన్ని ఎంపీడీవోకు అందచేస్తున్న తహసీల్దార్

చిత్రజ్యోతి SINCE 1965

రెండో షెడ్యూల్‌లో ఎన్సీ 24




నాగచైతన్య కథానాయకుడిగా కార్తీక్ దండు దర్శకత్వంలో ఓ చిత్రం (ఎన్సీ-24- వర్కింగ్ టైటిల్) తెరకెక్కుతోంది. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతోంది. శుక్రవారం హైదరాబాద్‌లో రెండో షెడ్యూల్‌ను ప్రారంభించినట్లు యూనిట్ తెలిపింది. నెలరోజుల పాటు సాగే ఈ షెడ్యూల్‌లో నాగచైతన్యతో పాటు ప్రధాన తారాగణం అంతా పాల్గొంటోంది. ఈ సందర్భంగా యూనిట్ నాగచైతన్య పోస్టర్‌ను విడుదల చేసింది. ఒక చేతిలో గొడ్డలి, మరో చేతిలో తాడుతో మాస్ లుక్‌లో నాగచైతన్య ఆకట్టుకున్నారు. ఈ చిత్రానికి అజనీష్ బి లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: రఘుల్ ధరుమాన్

వైరల్ వయ్యారి



గాలి జనార్దన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి కథానాయకుడిగా పరిచయమవుతున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'జూనియర్'. రాధాకృష్ణ దర్శకత్వంలో వారాహి చలనచిత్రం బేనర్‌పై రజనీ కొర్రపాటి నిర్మించారు. శ్రీలీల కథానాయిక. ఈ నెల 18న ఈ చిత్రం విడుదలవుతోంది. చిత్ర బృందం ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచింది. 'జూనియర్' నుంచి రెండో పాటను యూనిట్ శుక్రవారం విడుదల చేసింది. 'వైరల్ వయ్యారి' అంటూ సాగే ఈ గీతానికి కల్యాణ్ చక్రవర్తి సాహిత్యం అందించారు. దేవి శ్రీ ప్రసాద్ స్వరాలందించడంతో పాటు హరిప్రియతో కలసి ఆలపించారు. దేవి సంగీతంతో పాటు కిరీటి రెడ్డి, శ్రీలీల స్టెప్పులు ఈ పాటకు ప్రత్యేకాకర్షణగా నిలిచాయి. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: కె. కె. సెంథిల్ కుమార్

పల్లెటూరి సరదాలు



మనోజ్ చంద్ర, మోనిక టి, ఉషా బోసెల ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న గ్రామీణ నేపథ్య వినోదాత్మక చిత్రం 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. నటి, నిర్మాత ప్రవీణ పరుచూరి ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. రానా దగ్గుబాటి సమర్పణలో గోపాల కృష్ణ పరుచూరి, ప్రవీణ పరుచూరి నిర్మిస్తున్నారు. ఈనెల 18న థియేటర్లలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ ఈ చిత్ర టీజర్‌ని విడుదల చేశారు. మనోజ్ చంద్ర రికార్డ్ డ్యాన్స్ స్టూడియోని నడుపుతున్న యువకుడిగా కనిపించాడు. పల్లెటూరి జీవితాన్ని, సరదాలని అద్భుతంగా ఈ చిత్రంలో చూపించబోతున్నామని చిత్రబృందం పేర్కొంది.

జెన్కో జోరు.. రికార్డు స్థాయిలో విద్యుదుత్పత్తి

- మార్కెట్లో కొనకుండానే కరెంటు సరఫరా
- అందుబాటులోకి శ్రీశైలం జలవిద్యుత్
- మొత్తం 199.498 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి
- డిమాండ్‌కు సరిపడా అందడంతో.. బయట కొనుగోలు చేయని డిస్కంలు

అమరావతి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): బహిరంగ మార్కెట్లో విద్యుత్ కొనుగోళ్లకు వెళ్లకుండానే.. డిమాండ్‌కు సరిపడా కరెంటును ఏపీ జెన్‌కో ఉత్పత్తి చేస్తోంది. శుక్రవారం రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసింది. రాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థలు అందించిన సమాచారం మేరకు.. శుక్రవారం 199.498 మిలియన్ యూనిట్లను అవి ఉత్పత్తి చేశాయి. దీంతో.. మార్కెట్లో ఒక్క యూనిట్‌ను కూడా కొనుగోలు చేయకుండా డిస్కంలు డిమాండ్‌ను తట్టుకున్నాయి. శుక్రవారం ఏపీ జెన్కో ఆధ్వర్యంలోని థర్మల్ విద్యుత్కేంద్రాల్లో 78.015 మిలియన్ యూనిట్లు, జలవిద్యుత్కేంద్రాల్లో 19.869 మిలియన్ యూనిట్లు, జెన్కో సోలార్ కేంద్రాల్లో 1.588 మిలియన్ యూనిట్లు, సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ల 10.938 మిలియన్ యూనిట్లు, ఐపీపీ (సెయిల్, హెచ్ఎన్‌పీసీఎల్) 37.945 మిలియన్ యూనిట్లు, పవన విద్యుత్ 57.946 మిలియన్ యూనిట్లు, ప్రైవేటు సోలార్ 18.383 మిలియన్ యూనిట్లు, అంతర్రాష్ట్ర ఉత్పత్తి 1.206 మిలియన్ యూనిట్లు.. మొత్తం 199.498 మిలియన్ యూనిట్లను విద్యుత్ సంస్థలు అందించాయి. డిమాండ్ కూడా అంతే ఉండడంతో డిస్కంలు మార్కెట్లో కొనుగోలు చేయలేదు. శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్కేంద్రంలో ఉత్పత్తి కొనసాగుతోంది. 720 మెగావాట్లు అందుబాటులోకి వచ్చింది. కృష్ణపట్నం థర్మల్ మూడో యూనిట్ నుంచి 750 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయింది. వీటితో కలిపే 199.498 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి జరిగింది. ఇంకోవైపు.. థర్మల్ విద్యుదుత్పత్తి బాగానే ఉన్నందున ప్లాంట్లలో బొగ్గు నిల్వలను ఇంకా పెంచాలని విద్యుత్ రంగ నిపుణులు చెబుతున్నారు. వీటీపీఎస్‌లో రోజుకు 41,500 మెట్రిక్ టన్నుల బొగ్గు అవసరం కాగా.. 13 రోజులకు సరిపడా 5,48,586 టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఆర్టీపీపీలో రోజుకు 28,500 టన్నులు అవసరం కాగా.. రెండున్నర రోజులకు సరిపడా 74,549 టన్నుల నిల్వలే ఉన్నాయి. కృష్ణపట్నం థర్మల్ ప్లాంట్‌లో రోజుకు 29,000 టన్నుల బొగ్గు అవసరం కాగా.. భారీగా 2,30,020 టన్నుల నిల్వలు ఉన్నాయి. సెయిల్‌లో రోజుకు 20,000 మెట్రిక్ టన్నుల బొగ్గుకు గాను 4,72,705 టన్నుల నిల్వలు ఉన్నాయి.

బకాయిలతో డిస్కంలు విలవిల..

రూ.7,562.48 కోట్ల బకాయిలు రాష్ట్ర డిస్కంలను భయపెడుతున్నాయి. నెలలోపే విద్యుత్ బకాయిలను తీర్చాలన్న నిబంధనలను దాటిన మొత్తాలు రూ.3,513.34 కోట్లు ఉన్నాయి. ఈ నెలలో చెల్లించాల్సిన బకాయిలు రూ.4,049.14 కోట్లు. ఈ మొత్తాలను తీర్చడానికి నిధుల కోసం డిస్కంలు అన్వేషణ ప్రారంభించాయి. అప్పులు తీర్చడానికి కొత్త అప్పులు చేయడానికి సిద్ధమవుతున్నాయి.

ఇక 'స్మార్ట్' రేషన్ కార్డులు

- ఏటీఎం కార్డుల్లా రూపకల్పన
- క్యూఆర్ కోడ్‌తో వివరాలు ప్రత్యక్షం
- పాత కార్డుల స్థానంలో కొత్త కార్డులు
- నేతల ఫొటోలు లేకుండా ముద్రణ
- ప్రభుత్వ అధికారిక చిహ్నం, లబ్ధిదారు ఫొటో ఉండేలా చర్యలు
- సిద్ధమవుతున్న కొత్త స్మార్ట్ కార్డులు
- వచ్చే నెలలో పంపిణీకి ఏర్పాట్లు



అమరావతి, జూలై 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రేషన్ కార్డుల రూపుమారుతోంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తయారవుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం కార్డులకు పార్టీ రంగులు పులిమేసి.. వాటిపై ఒకవైపు జగన్ బొమ్మ, మరోవైపు వైఎస్ రాజశేఖరరెడ్డి బొమ్మను ముద్రించి పంపిణీ చేసింది. ఇప్పుడు వాటికి స్వస్తి చెప్పి.. రాజకీయ పార్టీల రంగులు లేకుండా, నేతల బొమ్మలు ముద్రించకుండా కొత్త కార్డులను రూపొందిస్తున్నారు. పాత వాటి స్థానంలో ఈ కొత్త కార్డులు జారీ చేయడంతో పాటు ఇకపై కొత్తగా మంజూరు చేసే కార్డులన్నీ కూడా స్మార్ట్ కార్డులుగానే ఉండనున్నాయి. బ్యాంకు ఏటీఎం కార్డు తరహాలో క్యూఆర్ కోడ్‌తో ఈ స్మార్ట్ రేషన్ కార్డును రూపొందిస్తున్నారు. ఈ కార్డుల జారీకి పౌరసరఫరాల శాఖ ఇప్పటికే కసరత్తును పూర్తి చేసింది. స్మార్ట్ రేషన్ కార్డుపై ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం, మరోవైపు కార్డుదారు (కుటుంబ పెద్ద) ఫోటో ఉంటాయి. ఆ రేషన్ కార్డు నంబరు, రేషన్‌షాపు నంబరు తదితర వివరాలుంటాయి. కార్డు వెనుకవైపు లబ్ధిదారు కుటుంబ సభ్యుల వివరాలుంటాయి. ఈ స్మార్ట్ రేషన్ కార్డును రేషన్ డీలర్ల వద్ద ఉండే ఈ-పోస్ యంత్రాల సహాయంతో స్కాన్ చేస్తే ఆ కుటుంబానికి సంబంధించిన వివరాలతో పాటు రేషన్ సరుకుల వినియోగానికి సంబంధించిన పూర్తి సమాచారం ప్రత్యక్షమవుతుంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించే ఈ కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ముద్రణ కోసం ఏపీటీఎస్ ద్వారా టెండరు ప్రక్రియ పూర్తి చేశారు. ప్రస్తుతం ముద్రణ దశలో ఉన్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను వచ్చే నెలలో పంపిణీ చేసేందుకు పౌరసరఫరాలశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

2 లక్షల కుటుంబాలకు కొత్తగా లబ్ధి

రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 1.46 కోట్లకుపైగా కుటుంబాలకు రేషన్ కార్డులు ఉన్నాయి. వైసీపీ హయాంలో అర్హతలున్న నవదంపతులు, పేదలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నా అప్పటి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో లక్షల సంఖ్యలో దరఖాస్తులు మూలనపడి ఉన్నాయి. అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో అర్హులైనవారందరికీ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది. దీంతోపాటు తల్లిదండ్రుల నుంచి వేరుపడిన వారికి స్ప్లిట్ కార్డులు, ఉన్న రేషన్ కార్డులలో సభ్యుల చేర్పులు, తొలగింపులు, చిరునామాల మార్పులకు అవకాశం కల్పిస్తూ గత మే నెలలో దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. దీంతో ప్రతి జిల్లా నుంచి లక్షలాదిగా వచ్చిపడిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల కోసం 1,47,187 మంది దరఖాస్తులు చేసుకోగా.. వారిలో 89,864 మందికి కొత్త కార్డులు మంజూరు చేశారు. 38,046 మంది దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించారు. కుటుంబ విభజన (స్ప్లిట్) కార్డుల కోసం 1,43,745 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1,09,787 మందికి కొత్త కార్డులు మంజూరు చేశారు. 20,403 దరఖాస్తులను తిరస్కరించారు. ఇలా కొత్తగా మంజూరు చేసిన దాదాపు 2 లక్షల కొత్త రేషన్ కార్డులలోని లబ్ధిదారులకు సెప్టెంబరు నెల నుంచి రేషన్ సరుకులు పంపిణీ చేసే అవకాశం ఉంది. కొత్తగా వచ్చిన కార్డులతో రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.48 కోట్లకు చేరింది.